1. మా తండ్రి యేసు పశువుల పాకలో
కుమారుడు క్రీస్తు ఒలీవల కొండలో
మోకాళ్ళ కన్నీళ్ళు ప్రార్థించి చూడు ॥మా॥

2. మా ఆత్మ దేవుడు కల్వరి కొండలో
సంపూర్ణ సమర్పణ చేసెను
చూడు తగ్గింపు ప్రార్థన సమర్పణతో
మార్గము సత్యమూ జీవము ॥మా॥

## 8

॥ప॥ విడువను నిను – ఎడబాయనని నా
కభయ మొసంగిన దేవా – నా కభయ మొసంగిన దేవా

1. నేరములెన్నో చేసి చేసి – దారి తప్పి తిరిగితినయ్యా
నేరము బాపుము దేవా – నీ దారిని నడుపుము దేవా ॥విడువ॥

2. పందులు మేపుచు ఆకలి బాధలో – పొట్టును కోరిన నీచుదనయ్యా
నీ దరి చేరితినయ్యా – నా తండ్రివి నీవే గదయ్యా ॥విడువ॥

3. మహిమ వస్త్రము సమాధానపు – జోడును నాకు తొడిగితివయ్యా
గొప్పగు విందులో చేర్చి నీ – కొమరునిగా చేసితివి ॥విడువ॥

4. సుందరమైన విందులలో – పరిశుద్ధులతో కలిపితివయ్యా
నిండుగ నా హృదయముతో – దేవ వందనమర్పించెదను॥విడు॥

## 9

॥ప॥ సహోదరి ప్రాణేశ్వరి నా ప్రియురాలా నా పావురమా

1. నీ ప్రేమ ఎంతో మధురం మధురం
నీ జిహ్వ క్రింద మధుక్షీరముండే
నీ చిగురులు దాడిమ వనము ఆ....
వింతైన శ్రేష్ఠ ఫల వృక్షములు ॥సహో॥

2. మూయబడిన ఉద్యాన వనమా



## 1

॥ప॥ తంబుర నాద స్వరముల తోడ తగు విధిని నిను భజన చేతు
అంబరంబున కెగెసే పాటలు హాయిగ పాడెద పాడెద ॥తంబుర॥

1. సితార స్వర మండలములతో – శ్రీకర నిను భజనచేతు
ప్రతిదినమున నీ ప్రేమ గాథను – ప్రస్తుతించి పాడెద పాడెద ॥తంబుర॥

2. మృదంగ తాళతకిట ధ్వనులతో – మృత్యుంజయ నిను భజనచేతు
ఉదయ సాయంత్రముల యందు –
హోసన్నా యని పాడెద పాడెద ॥తంబుర॥

3. పిల్లన గ్రోవిని చల్లగనూది – ఉల్లమలర నిను భజనచేతు వల్లభుడనిను
ఎల్లవేళల – హల్లెలూయా యని పాడెద పాడెద ॥తంబుర॥

## 2

॥ప॥ అబ్బా తండ్రి అని ప్రార్థించెదము
విజ్ఞాపనలు యాచనలు కృతజ్ఞతాస్తుతులు చెల్లింతుము

1. విశ్వాస ప్రార్థన రోగిని స్వస్థపరుచును
ఏకాంత ప్రార్థన ఆత్మను బలపరుచును
కన్నీటి ప్రార్థన కనికరము పుట్టించును ॥అబ్బా॥

2. ఉపవాస ప్రార్థన ఉజ్జీవం కల్గించును
సహవాస ప్రార్థన చెర నుండి విడిపించును
ఆత్మలో ప్రార్థన అభిషేకం నింపును ॥అబ్బా॥

3. కనిపెట్టు ప్రార్థన దర్శనము కల్గించును
విజ్ఞాపనా ప్రార్థన ఆత్మలను కాపాడును
ఆసక్తితో ప్రార్థన ఆద్భుతములు జరిగించును ॥అబ్బా॥

## 3

॥ప॥ అనంత జ్ఞాని నీకు అల్పుడను నాకు సహవాసమా
మహిమాన్విత నీకు మట్టినైన నాకు స్నేహమా

కృప ఇది నీ కృప కేవలం నీ కృప
కృపా.......కృపా.......కృపా.......కృపా...... ॥అనంత॥

1. కోట్లాది జనులలో గుర్తించావు
కోరుకుని నీ ప్రజలతో లెక్కించావు
క్షమించే మనస్సు కలిగి ఫలించే జీవమిచ్చి
పరలోక పౌరునిగ నను చేసావు ॥కృపా॥

2. అప్పగించుకున్నాను నీ కృపకే నేను
గొప్ప దేవుడ నీ సన్నిధిలో ఉన్నాను
పిలచిన వాడా నన్ను గెలిచిన వాడా ప్రేమించి
ప్రేరేపించి స్థిరపరచిన వాడా ॥కృపా॥

## 4

॥ప॥ ఎంత దూరమైన అది ఎంత భారమైన
యేసువైపు చూడు నీ భారమంత తీరు తీరానికి చేరు

1. నడచి నడచి అలసిపోయినావా
నడువలేక సొమ్మసిల్లి నిలచిపోయినావా
కలువరి గిరి దనుక సిలువ మోసిన
నజరేయుడేసు నీ ముందు నడువగా ॥యేసు॥

2. తెలిసి తెలిసి జారిపోయినావా
తెలియరాని చీకటిలో చిక్కుబడినావా
నిశీధిలో ప్రకాశించు చిరంజీవుడే
పరంజ్యోతి యేసు నీ ముందు నడువగా ॥యేసు॥

## 5

॥ప॥ సీయోను యాత్రికులం సిలువ సైనికులం
విశ్వాస యోధులం శ్రీ యేసు శిష్యులం
సిలువను చాటెదం ప్రేమను చూపెదం



ప్రభు యేసు కొరకు జీవించెదం
హల్లెలూయ జయం మనదే

1. చేతట్టి పాడెదం బాకాలు ఊదెదం
ఆత్మతో పోరాడెదం ఆర్భాటము చేసెదం ॥సిలువను॥

2. ఎరికోను కూల్చెదం ఎడతెగక ప్రార్థించెదం
సాతాన్ని ఎదిరించెదం జయభేరి మ్రోగించెదం ॥సిలువను॥

3. దివిటీలు వెలిగించెదం ప్రభురాకడ చాటెదం
సర్వలోకమునకు సాక్ష్యార్థమై నిలచెదం ॥సిలువను॥

## 6

॥ప॥ స్తుతి వస్త్రము ధరించి నీ సన్నిధిలో నేను
యాజకుని వలె స్తోత్ర బలులు జిహ్వాఫలములు అర్పింతును

1. రక్షణ పాత్రను చేతబూని నీ స్తోత్రమును
ప్రచురింతును ప్రధాన యాజకుడా నీవె మాదిరిగా
నీతి వస్త్రముతో సేవ చేసెదను ॥స్తుతి॥

2. లోకమునకు జ్యోతి వలెనే సత్య సాక్షిగా జీవించనా
సత్ క్రియలను జరిగించి
రక్షణ వస్త్రముతో తేజరిల్లెదను ॥స్తుతి॥

3. సిద్ధపడిన సంఘ వధువుగ పెండ్లి విందుకు నే చేరనా
నూతన యెరూషలేమై పరిశుద్ధ క్రియలతో
పెండ్లి వస్త్రముతో వరుని చేరెదను ॥స్తుతి॥

## 7

॥ప॥ మా యింటి పేరు పశువుల పాక
ప్రక్కింటి పేరు ఒలీవల తోట
ఎదురింటి పేరు కల్వరి కొండ
మా వాడ పేరు సీయోను కోట ॥మా॥

1. ఎన్నెన్ని కష్టాలొచ్చినా నేనేమి భయపడను
ఎవరేమి అనుకొనినా నేనేమి దిగులుచెందను ॥క్రీస్తు॥
2. నా యేసు ముందు నడువగా నాకెప్పుడూ జయమే
నా చెయ్యి పైకెత్తి హోసన్న పాడెదను ॥క్రీస్తు॥
3. సాతాను అధికారము నా యేసు పడగొట్టెను
సిలువలో బంధించి నను పైకి లేవనెత్తెను ॥క్రీస్తు॥
4. పాపాలు పోగొట్టెను నా శాపాలు తొలగించెను
యేసుని రక్తముచే స్వస్థత నొందితిని ॥క్రీస్తు॥

## 15

॥ప॥ మార్పులేని మానవుండా తీర్పుదినం దాగలేవురా
సోదరా తీర్పుదినం దాగలేవురా
1. మారు మనస్సు నొందని నీ తీరును
జీవ గ్రంథమందు లేని పేరును
అసహ్యించుకొనును ద్వేషించును
ఎరుగడనుచు యేసు నిను ఎంచును బాసించును ॥మార్పు॥
2. ఘోర పాపిగ నీవు కనబడి నేరస్థుడిగా నీవు నిలబడి
త్రోయబడి నరకాన కూలబడి
కాలబడి పోదువు ఖాయము హేయము ॥మార్పు॥
3. రక్షణ యేసు నొద్ద నున్నది
నిర్లక్ష్యం నీయొద్ద నున్నది
ఇదే అనుకూలమైన సమయం
ఇదే రక్షణ దినం అందుము పొందుము ॥మార్పు॥
4. సిలువ రక్తము వృధా చేయకు
చేజేతుల ఉరి వేసుకు చావకు
మన ఘన ధన పరలోకం
మరువకు వెరవకు ॥మార్పు॥



మూతవేసిన జలకూపమా
ఉద్యాన వనమా జలాశయమా ఆ......
లెబనోను పర్వత ప్రవాహమా ॥సహో॥
3. ఒక చూపుతో నను వశ పరచుకొంటివి
ఒక హారముతో వశ పరచుకొంటివి
లెబనోను విడచి నా తోడు రమ్ము ఆ.....
పరలోక తోటలో పరిణయమాడ ॥సహో॥

## 10

॥ప॥ సర్వము యేసే నాకు సర్వము యేసే
రవ్వంతైన సుఖము లేని దరణిలో దుఃఖములే
1. ఆయన ఆలోచన స్నేహితుడు సహాయుడు
ఆయన నను నడిపించు జ్ఞానపూర్ణుడేసుడే ॥సర్వము॥
2. తల్లియు తండ్రియు బంధువు స్నేహితుడు
సంతోష సమస్త యేళ్ళ సంపూర్ణ భాగ్యము ॥సర్వము॥
3. చింతలందాదరణ కంటిలోని జ్యోతియు
కష్టవ్యాధి పడకలందు చేతనున్న ఔషదం ॥సర్వము॥
4. రాకపోకలందు నాకు బోధకుడు ప్రియ తండ్రియు
ఆదరించు నాడు ప్రియ మిత్రుడు నా ప్రభువు ॥సర్వము॥
5. ఆస్తియు సంపాదన ఆభరణము నాయనే
వైద్యుడు నా విమోచకుడు ప్రియ మధ్యవర్తియు ॥సర్వము॥
6. పరమ జీవాహారము కాపరి నా వాంఛయు
ఆనందాతిశయం నాదు ప్రియుడు జయగీతము ॥సర్వము॥

## 11

॥ప॥ ఈ జీవిత ఈత ఈద లేకున్నాను
నా చేయి పట్టుకో నా యేసునాథా

గాలి తుఫానులకు కలిగే తరంగముల
కొట్టబడుచున్నాను గానా....దేవా

1. సారహీనమగు సంసారాబ్దిలోన సాగలేకున్నాను సాయంబు రావా
సార కరుణారసధారల్ నొసగుము సాగిపోవను ముందుకు శక్తిని నాకిమ్ము॥ఈ॥

2. సంఘ సంబంధముగ శాంతి లేకపోయె సమానతత్వంబు
సమసిపోయే సోదరులే నాకు శత్రువులైరి
సమాధానము నొసగు పరుగున రావా దేవా ॥ఈజీవిత॥

3. బయట పోరాటములు భయపెట్టుచుండెను
బంధువులందరు బహుదూరులైరి భార్యాపుత్రాదులచే బాధలెన్నో
కలిగే బాధలన్నియు బాప బహు త్వరగా రావా ॥ఈజీవిత॥

4. రాజ్యం పై రాజ్యంబు రంకె వేయుచుండే రాష్ట్రము పై
రాష్ట్రంబు రగులుచుండె రాజులకు రాజువై రయముగ
రావయ్యా రాజ్యమేలను త్వరలో రమ్ము రమ్ము ॥ఈజీవిత॥

5. సైతాను చెలరేగే సమయంబిక లేదని సింహంబు రీతి
గర్జించుచుండె సంకెళ్ళతో వచ్చి సైతానుని బంధించి
సమాధాన రాజ్యం స్థాపింపరావా ॥ఈజీవిత॥

6. మొదటి జామాయ్యెను మీరింక రారయ్యే రెండవ
జామున జాడలేదే మూడవ జామయ్యే మీరింక రాలేదే
నాల్గవ జామున నడిచి వస్తున్నావా ॥ఈజీవిత॥

7. పెండ్లికుమారుడు ప్రభువైన క్రీస్తుండు పెండ్లి సంఘం
ఆత్మయు పిలచుచుండెను పెండ్లి విందులో నేను
పెండ్లి వస్త్రముతోను హల్లెలూయ యని పాడెదను ॥ఈజీవిత॥

## 12

॥ప॥ ఎండిపోయిన ఎముకల్లారా
నిద్రించుచున్న సోదరులారా



యేసయ్య స్వరమును వినండి
ప్రభుచెంత చేరండి జీవాన్ని పొందండి

1. మట్టితో నిన్ను చేసెను జీవాత్మ నీలో పోసెను
తనరూపు నీకిచ్చెను మహిమతో నిన్ను నింపెను
యేసయ్యా నిన్ను పిలువగా సిగ్గుతో పరుగిడనేల ॥ఎండి॥

2. సొంత దొడ్డి మరిచావు మరణమార్గమును నీవుకోరావు
జీవాహారము లేక నీవు జీవచ్ఛవమై యున్నావు
యేసయ్య నిన్ను చూడగా ఎండిపోయి మిగిలావు ॥ఎండి॥

3. జీవాధిపతి నిన్ను ప్రేమతో పిలచుచుండెను
నూతన సృష్టి చేయ తన కరములు చాపియుండె
ఇంత గొప్ప రక్షణ నిర్లక్ష్యము చేయకుమా ॥ఎండి॥

## 13

॥ప॥ నా స్తుతి పాత్రుడా నా యేసయ్య నా ఆరాధనకు
నీవే యోగ్యుడవయ్యా ॥నా॥

1. నీ వాక్యమే నా పరవశము
నీ వాక్యమే నా ఆత్మకు ఆహారము
నీ వాక్యమే నా పాదములకు దీపము ॥నా స్తుతి॥

2. నీ కృపయే నా ఆశ్రయము
నీ కృపయే నా ఆత్మకు అభిషేకము
నీ కృపయే నా జీవన ఆధారము ॥నా స్తుతి॥

3. నీ సౌందర్యము యెరూషలేము
నీ పరిపూర్ణత సీయోను శిఖరము
నీ పరిపూర్ణత నా జీవిత భాగ్యము ॥నా స్తుతి॥

## 14

॥ప॥ క్రీస్తునందు ఉన్నవారికి ఎల్లప్పుడు జయమే
జయం జయం హోసన్నా హల్లెలూయ హోసన్నా

కడవరకు విశ్వాసం కొనసాగించి
ఆ కరుణామయుని కన్నులారా వీక్షించెదన్ ॥మరు॥
3. ఇంత గొప్ప శక్తి మంతుడేసు ఉండగా
ఎంత గొప్ప శోధనైనా ఎదురు నిలుచునా
చింతయేల జీవితాన క్రీస్తు ఉండగా
అత్యంతమైన ప్రభువు నాకు అండ ఉండగా ॥మరు॥

## 21

॥ప॥ రాకడనే రైలు బండి వస్తున్నది
రెండవ రాకడనే రైలు బండి వస్తున్నది
పరిశుద్ధుల కందులో చోటున్నది మంచి చోటున్నది
భలే చోటున్నది చక్కని చోటున్నది
1. నీతియనే ద్వారము దానికున్నది
పాపులను క్షమియించే బ్రేకులున్నది
సడన్ బ్రేకులున్నవి ॥రాకడ॥
2. రక్షణనే టిక్కెట్లు దానికున్నవి
మారుమనస్సు పొంది మీరు
ముందుకు రండి టిక్కెట్టు కొనండి ॥రాకడ॥
3. పాపులున్న స్టేషనులో బండి ఆగదు
పరిశుద్ధుల స్టేషనులో బండి ఆగును ॥రాకడ॥

## 22

॥ప॥ వ్యర్థము వ్యర్థము సోదరా యేసులేని బ్రతుకు నీకు వ్యర్థమే
వ్యర్థము వ్యర్థమే సోదరీ యేసులేని రోజంతా వ్యర్థమే
యేసుని నమ్ముకుంటే స్వర్గమే స్వర్గము
యేసుని నమ్మకుంటే నరకమే నరకము
1. మణులు మాన్యాలు ఎన్ని నీకు ఉన్నా
తరగని ధనరాసులు నీ ఇంట ఉన్నా



## 16

॥ప॥ మూడు నాళ్ళ ముచ్చటకోసం ఈ మనిషి పడే తపన చూడరా
1. మనిషికి తన మనసే చెరసాలరా
మమతలు మమకారాలు బంధాలురా
వల్లకాటి వరకేరా భవబంధాలు
నీ కల్లానికి చేరవురా అనుబంధాలు
కల్లలైన కలలు మానుకో ఎల్లవేళలా ప్రభుని వేడుకో॥మూడు॥
2. ఇంద్ర ధనస్సు లాంటిదోయి ఈ సంసారం
అది కనిపించి మాయమయ్యే రంగుల వలయం
గడ్డి పువ్వులాంటి దోయి ఇలలో సౌఖ్యం
అది పాపానికి జీతమురా మనిషికి మరణం
నిత్యమైన సుఖం వెదకరా నిరతము ఆ ప్రభుని వేదరా ॥మూడు॥
3. తప్పిదములు దాచువాడు వర్ధిల్లడు
అది ఒప్పుకొని విడిచిపెట్టు ఓ సోదరా
జిగటగల ఊబి నుండి పైకి లేపి
నీ పాదములు స్థిరముగా నిలుపును ప్రభువే
తీర్పు తీర్చబడక మునుపే తప్పక ఆ ప్రభుని వేడరా॥మూడు॥

## 17

॥ప॥ పోరాటం ఆత్మీయ పోరాటం
చివరి శ్వాస వరకు ఈ పోరాటం ఆగదు
సాగిపోవుచున్నాను సిలువను మోసుకొని నా గమ్యస్థానానికి
1. నా యేసుతో కలసి పోరాడుచున్నాను
అపజయమే ఎరుగని జయశీలుడాయనే
నా యేసు కొరకు సమర్పించుకున్నాను
ఆగిపోను నేను సాగిపోవుచున్నాను ॥పోరాటం॥

2. నా యేసు వెళ్ళిన మార్గము లేనని
అవమానములైనా ఆవేదనలైనా
నా యేసు కృప నుండి దూరపరచలేవని
ఆగిపోను నేను సాగిపోవుచున్నాను ॥పోరాటం॥

3. ఆదియు అంతము లేనివాడు నా యేసు
ఆసీనుడయ్యాడు సింహాసనమునందు
ఆ సింహాసనం నా గమ్యస్థానం
ఆగిపోను నేను సాగిపోవుచున్నాను ॥పోరాటం॥

## 18

॥ప॥ యేసయ్యా నా హృదయ స్పందన నీవె కదా
విశ్వమంతా నీ నామము ఘననీయము

1. నీవు కనిపించని రోజున ఒక్క క్షణమొక
యుగముగ మారెనే
నీవు నడిపించిన రోజున యుగయుగాల తలపు
మది నిండినే ॥యేస॥

2. నీవు మాట్లాడని రోజున నా కనులకు
నిద్దుర కరువాయెనే
నీవు పెదవిప్పిన రోజున నీ సన్నిధి
పచ్చిక బయలాయెనే ॥యేసు॥

3. నీవు వరునిగ విచ్చేయువేళ నా తలపుల
పంట పండునే
వధువునై నేను నిను చేరగ యుగయుగాలు
నన్నేలు కొందువనే ॥యేస॥

## 19

॥ప॥ మందిరం ప్రభుని మందిరం
సుందరమైనది చూడదగినది



మరపురానిది మరువజాలని
పరిశుద్ధమైనది పావనమైనది

1 మనుష్యుల చేత విసర్జింపబడి
దేవుని చేత ఏర్పరచబడినది
సజీవమైన రాళ్ళచేత కట్టబడినది ఈ మందిరం ॥మంది॥

2. అన్యజనులలో కదలిక కలిగెను
కదిలిరి వారు కానుకలతో
అర్పించిరి తమ ఇష్ట వస్తువులు
నింపిరి మహిమతో ఈ మందిరమును ॥మంది॥

3. కష్టపడిరి తన సేవకులంతా
నష్టమనక మన దేవుని పనికై
పస్తులుండిరి ఆత్మలకొరకై పాటుపడిరి ఈ మందిరం ॥మంది॥

4. మునుపటి మందిరము కన్న మించినదై
కడవరి మందిరము మహిమతో నింపబడె
కనబడుచున్నది కాంతివంతముగా
నిండియున్నది శాంతి సమాధానం ॥మంది॥

## 20

॥ప॥ మరుతునా నా యేసును కలనైన మరుతునా నా ప్రభువును
నజరేయుని పిలుపును నా యేసుని ప్రేమను

1. నను పిలచిన నా ప్రభువు నీతి మంతుడు
నా దేవుడు ఏనాడు మాట తప్పడు
విడువడు నిను ఎడబాయడు ఏనాడు
నీకు నిత్యజీవమిస్తానని పలికిన యేసయ్యమాటను ॥మరు॥

2. సత్య మార్గమందు నేను సాగిపోవుదున్
నిత్య రాజ్యమహిమలోన పాలు పొందెదన్

5. పనికి రాని పాత్రను నేను
సరిచేయుమా ప్రభు వాడుకొనుమా ॥కరు॥

## 28

॥ప॥ అదిగో నా నావ బయలుదేరుచున్నది
అందులో యేసు ఉన్నాడు నా నావలో క్రీస్తు ఉన్నాడు

1. అలలెన్ని వచ్చినా అదరను....అరెరె
వరదలెన్ని వచ్చినా వణకను....అరెరె
ఆగిపోయే అడ్డులొచ్చినా
సాగిపోయే సహాయంబు ఆయనే ॥అదిగో॥

2. లోతైన దారిలో పోవుచున్నది....అరెరె
సుడిగుండాలెన్నో తిరుగుచున్నది....అరెరె
సూర్యుడైన ఆగిపోయినా
చుక్కాని మాత్రం సాగిపోవును ॥అదిగో॥

3. నడిజాము రాత్రిలో నడిచిన....అరెరె
నడిసంద్రము మధ్యలో నిలచినా....అరెరె
నడిపించును నా యేసు
నన్ను అద్దరికి నడిపించును ॥అదిగో॥

## 29

॥ప॥ హోసన్ననుచూ స్తుతి పాడుచూ సీయోనుకూ చేరెదం
హోసన్నా.....హోసన్నా....

1. ఈ లోక యాత్రలో బాటసారులం
ఈ జీవన కదలిలో పరదేశులం
క్షణ భంగురం ఈ క్షయ జీవితం
అక్షయ నగరం మనకు శాశ్వతం ॥హోసన్నా॥



బంధూబలగాలు అమితముగా నీకున్నా
పాపాలను క్షమియించే యేసయ్యను లేకున్నా ॥వ్యర్థ॥

2. సృష్టిని పరికించే జ్ఞానము నీకెంతున్నా
సృష్టిని పూజించే అనుభవమే నీకున్నా
చిత్ర చిత్ర పనులు చేసి చరిత్రకే ఎక్కుతున్నా
ఈ సృష్టికి మూలమైన యేసయ్యను లేకున్నా ॥వ్యర్థ॥

3. కవుల కల్పనతో దేవుళ్ళను చేసుకున్న
భక్తిలో భ్రమచెంది గోపురాలు కట్టుకున్నా
మతమౌఢ్యం రేపుకుంటూ రాజ్యాలే ఏలుతున్నా
దేవుళ్ళకు దేవుడైన యేసయ్య లేకున్నా ॥వ్యర్థ॥

## 23

॥ప॥ నే యాత్రికుడను నే క్రైస్తవుడను
నా పయనం యేసుతో నా పయనం క్రీస్తుతో

1. నా యేసు మార్గములో కష్టాలు ఎన్నో కన్నీరు
ఎంతో ఎదురుదెబ్బలు ఎన్నో
కరువులే కరువులే కరువులే కరువులే
అయిననూ పయనము ఆగదు ॥నే యాత్రి॥

2. శోధింపబడినంతలో ఎంతో ఆనందం ఎంతో
సంతోషం పరమ ఆనందమే
జీవమే జీవమే జీవమే జీవమే
అయినను పయనము ఆగదు ॥నే యాత్రి॥

3. నా యాత్ర ముగినంతలో వేవేల దూతలు
పరిశుద్ధులందరు పెద్దలందరితో
ఉందును ఉందును ఉందును ఉందును
అయినను పయనము ఆగదు ॥నే యాత్రి॥

# 24

॥ప॥ నీవుండగా ఈ లోకంలో – నాకేమి అక్కరలేదు ప్రభువా
నాకేది అక్కరలేదు
నా దేవ నా ప్రభువా నీ తోడుయే
నాకెంతో ధన్యకరము – నా యేసువా నా రక్షకా

1. నా జన్మ ఏ పాటిదో – తలపోసి భయమొందితిని
ఈ ఓటి పాత్రను – మహిమైశ్వర్యముతో నింపావు
నా పాదమెపుడు – నీ చెంత నుండ
నాకేమి కొదువగును యేసయ్యా ॥నీవు॥

2. నా తల్లి గర్భాన నుండి – సాతాను సంబంధిని
ఈ మట్టి పాత్రను – కలుషంబులను కడిగావు
నా నిండు మదిలో – నా గుండె గదిలో
నీ కన్న వేరే లేరయ్యా ॥నీవు॥

# 25

॥ప॥ యేసు వంటి సుందరుడు ఎవ్వరు ఈ భువిలో
ఎన్నడు నే చూడలేదు ఇక చూడబోనుగా
పరిపూర్ణ సుందరుడు భువిలోన జీవితమునకు
నీవె చాలు వేరెవ్వరు నాదు ప్రియ యేసయ్య
మట్టికోసం మాణిక్యమును విడిచిపెట్టను
పాడు మట్టికోసం మాణిక్యమును విడిచిపెట్టను

1. పరిపూర్ణ సుందరుడు రక్షించుకొంటివి నన్ను
సంపూర్ణముగా నన్ను నీకు అర్పించెదను ॥యేసు॥

2. యెరుషలేము కుమార్తెలు నన్ను చుట్టుముట్టిరి
నీపైనున్న ప్రేమను తొలగింపబూనిరి ॥యేసు॥

3. దినదినం నీపై నా ప్రేమ పొంగుచున్నది
యేసయ్యా వేగమే వచ్చి నన్ను చేరుము ॥యేసు॥



# 26

॥ప॥ యేసంటే దేవుడు అందరికి దేవుడు
ఏమనుకున్నావు ఎవరనుకున్నావు

1. దేవుళ్ళకు దేవుడు దయ్యాలకు దేవుడు
దేవతలందరిపై మహాత్యమున్న మహారాజు ॥యేసంటే॥

2. నీళ్ళను రసముగ మార్చి నీటి మీద నడచినాడు
నమ్మిన తన భక్తుని నీటి మీద నడిపించినాడు ॥యేసంటే॥

3. కుంటి గ్రుడ్డి మూగ చెవిటి బాగుచేసినాడండి
చనిపోయిన లాజరును మాటతో బ్రతికించినాడు ॥యేసంటే॥

4. చచ్చిపోయి లేచినాడు సమాధినే గెలిచినాడు
చచ్చిన నిను లేపుతాడు చావంటే భయము లేదు ॥యేసంటే॥

# 27

॥ప॥ ఆకాశమందున్న ఆసీనుడా
నీ తట్టు కనులెత్తుచున్నాను
నేను నీ తట్టు కనులెత్తుచున్నాను

1. దారితప్పిన గొఱ్ఱెను నేను
దారి (తెలియక) కానక తిరిగితినయ్యా
కరుణించుమా యేసు కాపాడుమా
నీ తట్టు కనులెత్తుచున్నాను ॥ఆకాశ॥

2. గాయపడిన గొఱ్ఱెను నేను
స్వస్థపరుచుమా పరమ వైద్యుడా ॥కరు॥

3. పాప ఊబిలో పడియున్నాను
లేవనెత్తుము శుద్ధిచేయుము ॥కరు॥

4. ఎండిపోయిన ఎముకను నేను
ఆత్మ నింపుము బ్రతికించుము ॥కరు॥

## 35

॥ప॥ హృదయమే అగాధమైన లోయరా
మానవులను మలచే కార్ఖానరా
మంచి చెడుల మిళితము పాప పుణ్యఫలితము
మనిషి మనిషి దోచుకొనే చోటురా

1. ఆదిలోన హవ్వ పడెను – ఆ లోయలో
ఆదామును హతమార్చెను – ఆ లోయలో
పాపమపుడు పుట్టినది – ఆ లోయలో
పురిటికందు ఏడ్చినది – ఆ లోయలో ॥హృద॥

2. ఆశలణగ ద్రొక్కెను – ఆ లోయలో
యూదా ఇస్కరియోతును – ఆ లోయలో
రాణువులకు నాణెములకు – దాసుడాయెను
ఘోరమరణమొందెను – ఆ లోయలో ॥హృద॥

3. ఏదేనును దూరపరచె – ఆ హృదయము
సిలువ రహదారి వేసే – ఆ హృదయము
మదన పడక మారుమనస్సు – తుదకు వేడుము
హృదయమిచ్చి తలలు వంచి తుదకు వేడుమా ॥హృద॥

## 36

॥ప॥ పరమ యెరూషలేమా – పరిశుద్ధ బూషణాలతో
వరునికై అలంకరించి – సిద్ధపడే వధువు సంఘమా
ఆమెన్ హల్లెలూయ – ఆమెన్ హల్లెలూయ
ఆమెన్ హల్లెలూయా – ఆమెన్ హల్లెలూయ

1. నా గొర్రెలు నా స్వరము వింటాయి
అవి ఎన్నడు నన్ను వెంబడిస్తాయి – అన్నాడు ప్రభుయేసు
అనుసరించు ప్రభుయేసుని ॥పరమ॥



2. మన్నయిన ఈ దేహం మహిమరూపమై
ధవళ వర్ణ వస్త్రములు ధరియించెదము
నాథుడేసుకు నవ వధువులము
నీతి పాలనలోన యువరాణులము ॥హోసన్నా॥

3. ప్రతి భాష్ప బిందువును తుడిచివేయును
చింతలన్ని తీర్చి చెంత నిలుచును
ఆకలి లేదు దప్పిక లేదు
ఆహా మన యేసుతో నిత్యమానందం ॥హోసన్నా॥

## 30

॥ప॥ ప్రకటింతునయ్యా ప్రతి చోట నీ ప్రేమ వార్త
యేసయ్యా ప్రచురింతు నీదు సువార్త మెస్సయ్యా
రారండి జనులారా రారండి ప్రజలారా
నేను చేసినవన్నీ నాతో చెప్పినవానిని చూశానండీ
అతడే మెస్సయ్యా ఆయనే యేసయ్యా

1. ఎండవేళలో ఎంతో అలసి ఒంటరిగా ఒకనాడు
యాకోబు బావి దగ్గర కూర్చున్నాడే
నీటికై నేను వెళ్ళగ దాహమిమ్మని నన్నడిగాడే ॥అతడే॥

2. ఎరుగకనే ఎన్నో ప్రశ్నలు వేసారక అడిగానే
విసుకక నాకు వివరంగా చెప్పాడే
నేనిచ్చు నీళ్ళు త్రాగితే ఎన్నడు దప్పిక కావన్నాడే ॥అతడే॥

3. జీవజలం తానన్నాడే జీవం తానన్నాడే
ఆ జలములు త్రాగాలంటే పాపపుకుండ విడువాలంట
ఆ కుండను అచటే వదలి ఆయన సాక్షిగ నేనొచ్చానే ॥అతడే॥

## 31

॥ప॥ చూచుచున్న దేవుడవయ్యా నన్ను చూచినావు

నీ పేరేమిటో ఎరుగనయ్యా
నా పేరుతో నన్ను పిలిచావయ్యా

1. శారాయి మాటలే విన్నాను అబ్రాహాముకే బార్యనయ్యాను
ఈ అరణ్య దారిలో ఒంటరినై
దిక్కులేక తిరుగుచున్న హాగరును నేను హాగరును ॥చూచు॥

2. ఇష్మాయేలుకు తల్లినైతిని అయినవారితో
త్రోసివేయబడితిని కన్నకొడుకు మరణమును
చూడలేక తల్లడిల్లి పోతున్న తల్లిని నేను ఆనాద తల్లిని నేను

3. పసివాడి మొరను ఆలకించావు జీవజలమునిచ్చి
నీవు బ్రతికించావు నీ సంతతిని దీవింతునని
వాగ్దాన మిచ్చిన దేవుడవు గొప్ప దేవుడవు ॥చూచు॥

## 32

॥ప॥ దైవజనులు కావాలి కావాలి
దైవజనులు లేవాలి లేవాలి
ప్రభుసేవకు పరుగులెత్తువారు
ప్రభుకోసం ప్రాణమిచ్చెడివాడు

1. నశించు పోవు దేశము కొరకు
కన్నీరు కార్చెడివారు
పడిపోయిన ప్రాకారాలు కట్టగోరు నెహెమ్యాలు
తన ప్రజల పాపాలకై విలపించే సమూయేలులు ॥దైవ॥

2. ప్రభు పిలుపు వినిన వెంటనే
వలల విడిచి వెంబడించిన
పేతురు వంటి శిష్యులు కావాలి కావాలి
ఎలీషా వంటి వారు కావాలి లేవాలి ॥దైవ॥

3. కోతెంతో విస్తారము కోసెడి పని వారు కొదువగా



పొలములో పనిచేయుటకు వస్తావా నీవు
వస్తావా నీ పనికి జీతమున్నది బహు
మానమున్నది కిరీటమున్నది ॥దైవ॥

## 33

॥ప॥ నా దేవుడు ప్రతి అవసరమును తీర్చును మహిమైశ్వర్యముతో
తల్లి వలె ప్రేమించును తండ్రి వలె పోషించును
కాపరి వలె నడిపించును వైద్యునిలా స్వస్థపరుచును

1. కలవరపడి నే కొండలవైపు కన్నులెత్తుదునా
నా సహాయము నీవేగ నా యేసు నా రాజా ॥తల్లి॥

2. జీవించుచున్నది నేను కాదు జీవించు క్రీస్తేసే
నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభమే ॥తల్లి॥

## 34

॥ప॥ నీ చేతితో నన్ను పట్టుకో
నీ ఆత్మతో నన్ను నడుపు
శిల్పి చేతిలో శిలను నేను అనుక్షణము నన్ను చెక్కుము

1. అంధకార లోయలోన సంచరించిన భయము లేదు
నీ వాక్యము శక్తి గలది
నా త్రోవకు నిత్య వెలుగు ॥నీ చేతితో॥

2. ఘోరపాపి నేను తండ్రీ పాప ఊబిలో పడియుంటిని
లేవనెత్తుము శుద్ధి చేయుము
పొందనిమ్ము నీదు ప్రేమను ॥నీ చేతితో॥

3. ఈ భువిలో రాజు నీవె నా హృదిలో శాంతి నీవె
క్రుమ్మరించుము నీదు ఆత్మను
జీవితాంతము సేవ చేసెదన్ ॥నీ చేతితో॥

1. ప్రేమ సంతోషం సమాధానము చూపుచూ
కడవరకు స్థిరపడి నిలకడ కొనసాగుమా ఆ...ఆ...
ఆరువందల అరువది ఆరు ముద్ర ధరణిలో దాగి
యుండగా ఉపచారము చేయుచుండుమా
అపచారము మానివేయుమా ॥నా సఖీ॥
2. మనస్సు పెట్టబోకు ధనం మీద ఆశతో
ప్రభుని కొరకు ఎదురు చూసి మోసపోకు సోదర
॥ఆరు॥ ॥నా సఖీ॥
3. దుష్టక్రియల అక్రమములు క్రమపరచే కత్తెర
వాక్యమనే కత్తెరలో కత్తిరింపబడవలె
॥ఆరు॥ ॥నా సఖీ॥
4. పదిలముగ కట్టుకొనుము పదిమందిని బాగుచేయుము
నీతి నడుము కట్టుకొని డాలు చేత బట్టుకొని ॥ఆరు॥ ॥నా సఖీ॥

## 42

॥ప॥ నే సాగెద యేసునితో నా జీవిత కాలమంత
యేసుతొ గడిపెద యేసుతొ నడచెద
పరమును చేరగ నే వెళ్ళెద హానోకు వలె సాగెద
1. తల్లియే మరిచిన తండ్రియే మరిచిన
బంధువులే నన్ను వెలివేసినా
బలవంతునితో సాగెద ॥నే సాగెద॥
2. వెనుక శత్రువులు వెంటాడినను
ముందు సముద్రము ఎదురొచ్చిన
మోషే వలే సాగెద ॥నే సాగెద॥
3. లోకపు శ్రమలు నన్నెదిరించిన
కఠినులు రాళ్ళతో హింసించిన
సైఫెను వలె సాగెద ॥నే సాగెద॥



2. రెక్కల క్రింద తన పిల్లలను చేర్చుకొని ప్రేమతోడ
పిలచిన కోడిపోలి పిలిచాడు ప్రభు నిన్ను
వెనుదియ్యకు ప్రభు నుండి ॥పరమ॥
3. తన గర్భాన పుట్టిన బిడ్డను ఏ తల్లయినా మరచినా
మరవవచ్చును – ప్రభు నిన్ను మరువడు
మరువవద్దు ప్రభు యేసుని ॥పరమ॥
4. శ్రమలలో పరిశుద్ధత కాపాడుకో – శోధనలలో
విశ్వాసం కాపాడుకో – ప్రభుకొరకు సిద్దపడుమా
గొర్రెపిల్ల జీవకన్యకా ॥పరమ॥

## 37

॥ప॥ ఆలకించుడి ప్రియుని స్వరము వినబడుచున్నది
ఇదిగో నా ప్రియుడు అతిత్వరలో వచ్చుచున్నాడు
ఆనందం ఆనందం ఎంతో ఆనందం
ప్రియుడేసుని సహవాసం ఎంతో సంతోషం
1. దవళ వర్ణుడు రత్న వర్ణుడు అతి పరిశుద్దుడు
ఎవరుసాటి లేరు పోటి నాదు ప్రియుడేసుకు ॥ఆనం॥
2. ఆదరించి సేదదీర్చే ప్రియుడు నావాడు
హత్తుకొనును ఎత్తుకొనును ఎంత ధన్యుడను ॥ఆనం॥
3. పాపం తీసి శుద్ధిచేసి సౌందర్యము నిచ్చెను
ప్రియుని పైన ఆనుకొనుచు సాగిపోయెదను ॥ఆనం॥
4. మేఘములపై ప్రియుడు త్వరగా రానైయున్నాడు
మహిమ ధరించి మేఘములపై ప్రియుని చేరెదను ॥ఆనం॥

## 38

॥ప॥ అనుభవానికి వచ్చెనా అంతులేని వేదన
దైవ వాక్కును మీరినందుకు పడెను నీకు కఠిన శిక్ష

1. మట్టి నుండి మనిషిగా ప్రభు నిన్ను మలిపినాడే
ప్రక్కటెముకల పడతి చేసి నీకు తోడుగ
పంపినాడే భుమిని స్వర్గం చేసి
మంచి చెడులను తెలిపినాడే ॥అను॥

2. రాజు నీవు రాలిపడితివి రాయి రప్పల మధ్యన
కలికి మాటకు విలువ ఫలముగ కష్టములు
నిన్ను ముసిరెనా ఆదరించిన ప్రకృతే
నిన్ను వికృతముగా మార్చెనా ॥అను॥

3. మనిషి మనుగడ విలువ ఫలముగ
జన్మ పాపము అంటుగట్టి ఆరు ఋతువుల
కాల చక్రం పాపభారము తలను పెట్టి
తరతరాలుగా జాతిని మరణ భయమును తోసినావే ॥అను॥

## 39

॥ప॥ రెండే రెండు దారులు ఏ దారి కావాలో మానవా
ఒకటి పరలోకం మరియొకటి పాతాళం

1. పరలోకం గొప్ప వెలుగుతో ఉన్నది పరిశుద్ధులకోసం
రాత్రి ఉండదు పగలు ఉండదు
సూర్యుదుండడు చంద్రుదుండడు
దేవుడైన ప్రభువే ప్రకాశించుచుండెను
యుగయుగములు పరలోక రాజ్యమేలుచుండెను
యేసు ప్రభుని నమ్ముకో పరలోకం చేరుకో ॥రెండే॥

2. పాతాళం అగ్నిగుండము ఉన్నది ఘోరపాపుల కోసం
అగ్ని ఆగదు పురుగు చావదు
అగ్నిలోన ధనవంతుడు బాధపడుచుండెను
అబ్రాహాము రొమ్మున లాజరును చూశాడు
లాజరును చూసి దాహమని అడిగాడు
యేసు ప్రభుని నమ్ముకో పరలోక చేరుకో ॥రెండే॥



3. పుడతావు నీవు దిగంబరిగ వెళతావు నీవు దిగంబరిగ
గాలిమేడలు ఎన్నో కడతావు
నా కంటే ఎవ్వరు ఉన్నారంటావు
లోకంలో ఘోరమైన పాపాలు చేస్తావు
ఆ పాపాలే నిన్ను అగ్నిపాలు చేస్తాయి
అగ్నిలోన పడకుండా యేసుప్రభుని నమ్ముకో ॥రెండే॥

## 40

॥ప॥ రక్షణనే ఓడ తలుపు తెరువబడింది
నాటి కంటే నేడు మరి చేరువలో ఉంది
ఆలస్యం చేయకుండా కేవు తీసుకో
అవకాశం ఉండగానే రేవు చేరుకో ॥ఆల॥

1. నూటిరువది వత్సరాల నోవహు సువార్తను
లెక్కచేయలేదు మరి వెక్కిరించారు ప్రజలు
వర్షమెక్కువయింది ఓడ తేలిపోయింది
తట్టి తడిమి చూసినా తలుపు మూయబడింది ॥ఆల॥

2. చిక్కుడు కాయల కూరతో ఒక్కపూట కూటికొరకై
జేష్టత్వం అమ్ముకున్న భ్రష్టుడైన ఏశావు
ఒక్క దీవెనైన నాకు దక్కలేదు తండ్రియని
సమీపించి ఏడ్చినా శాపమే మిగిలింది ॥ఆల॥

3. మీలో ఒక్కరు నన్ను అప్పగింపనున్నారని
చెప్పగానే ప్రభుని మాట ఒప్పుకోలేదు యూదా
తప్పుకుని తరలిపోయి తల్లకిందులా పడి
నట్టనడుమ బ్రద్దలై నశియించినాడు చూడు ॥ఆల॥

## 41

॥ప॥ నా సఖీ నీవు సౌందర్యవంతురాలవు
నీ పెదవులు చూడగ తేనియ లొలుకు చున్నవి

యేసు నందు నిలచున్నవాడా యేసుకొరకు జీవించువాడా
జయించుము అనుక్షణము జయించుము దినదినము
1. రెండంచుల ఖడ్గమును పట్టుకుని ప్రార్థించుము
నీ పట్టు వదలక సిలువపైన నీ గురిని నిల్పుము
చేరువరకు నీ గమ్యస్థానము ॥యుద్ధము॥
2. పరలోకము నీ పక్షముండగా ప్రభుయేసే నీ ప్రక్కనుండగా
పోరాడి నిను గెల్చునెవ్వరు ప్రభువుకన్న బలవంతులెవ్వరు
3 భక్తులెందరో నీకు ముందుగ శక్తిని పొంది సాగుచుండగా
ప్రభువు వారిని నడుపుచుండగా ప్రియుడా నిన్ను
నడుపకుండునా ॥యుద్ధము॥
4. మోషే ఏలియా మొదలగువారు పౌలు పేతురు
పరమ భక్తులు ఎందరెందరో ముందు నడువగా
ఏల భయము ఇక ముందంజ వేయ ॥యుద్ధము॥
5. యెహేజ్కేలు యెషయా దానియేలు దావీదు
మలాకీ ఎందరెందరో ముందు నడువగా
ఏల భయము ఇక ముందంజ వేయ ॥యుద్ధము॥

## 49

॥ప॥ మా నాన్న యింటికి నేను వెళ్ళాలి
నా తండ్రి యేసుని నేను చూడాలి
మా నాన్న యింటిలో ఆదరణ ఉన్నది
మా నాన్న యింటిలో సంతోషం ఉన్నది
మా నాన్న యింటిలో నాట్యమున్నది
1. మగ్దలేని మరియలాగా నీ పాదాలు చేరెదను
కన్నీటితో నేను కడిగెదను
తల వెంట్రుకలతో తుడిచెదను ॥మా॥



4 బ్రతుకుట క్రీస్తే చావైతే మేలే
క్రీస్తుకై హతసాక్షిగా మారిన
పౌలు వలె సాగెద ॥నే సాగెద॥

## 43

॥ప॥ శాశ్వతమైన ప్రేమతో ప్రేమించావయ్యా
కృప చేతనే నన్ను రక్షించావయ్యా
నీ ప్రేమ గొప్పది నీ జాలి గొప్పది
నీ కృపా గొప్పది నీ దయా గొప్పది
1. అనాధిగా వున్న నన్ను వెదకి వచ్చితివి
జాలిజూపి ఆదరించి నడిపించితివి ॥నీ ప్రేమ॥
2 అస్థిరమైన లోకంలో తిరిగితినయ్యా
సాటిలేని యేసయ్య చేర్చుకుంటివి ॥నీ ప్రేమ॥
3. తల్లి గర్భమందే నన్ను ఎరిగియుంటివి
తల్లిలా ఆదరించి నడిపించితివి ॥నీ ప్రేమ॥

## 44

॥ప॥ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
పడవ సాగి పోతుంది పరలోక తీరానికి
గడువు దాటి పోతుంది రక్షణ పొందదానికి
అదిగదిగో తీరము అల్లదిగో పరలోకము
1. సంఘమనే పడవదిగో సంధ్యారాగంబుతో
సాగిపోవుచున్నది స్వామి యేసుతో ॥అదిగది॥
2. అమరముపై యేసుండగ భయమెందుకు
పరమపురి చేరుటకు సాగుముందుకు ॥అదిగది॥
3. నాయకుడు నావికుడు నా యేసుడే
నన్ను ఆదరించువాడు నా దేవుడే ॥అదిగది॥

# 45

॥ప॥ నేడు ఇక్కడ రేపు ఎక్కడో తెలియని పయనము ఓ మానవా
దిగంబరిగ నీవు పుడతావు దిగంబరిగానే నీవు వెళతావు

1. నీవు ఉన్నప్పుడే యేసు ప్రభుని నమ్ముకో
నమ్ముకుంటే నీవు మోక్షమునకు పోదువు ॥దిగం॥

2. అది నాది ఇది నాదని అదిరి పడతావు
చివరికి ఏది రాదు నీ వెంట ॥దిగం॥

3. ఎప్పుడు పోవునో ఎవ్వరికి తెలియదు
ఎక్కడ ఆగునో ఎవ్వరు ఎరుగరు ॥దిగం॥

# 46

॥ప॥ బంగారు బొమ్మవు నీవమ్మా వధువు సంఘమా రావమ్మా
శృంగార ప్రభువు యేసమ్మ వరుడు క్రీస్తు గొరియ పిల్లమ్మా

1. పశ్చాత్తాపమే పెండ్లి చూపులమ్మా
పాపక్షమాపణే నిశ్చితార్ధమమ్మా
విరిగిన మనస్సే వరుని కట్నమమ్మా
నలిగిన హృదయమే పెళ్ళి పత్రికమ్మా
గొరియ పిల్ల రక్తములో తడిచినా
పవిత్ర కన్యవై నిలచేవమ్మా ॥బంగారు॥

2. కొరడా దెబ్బలే పెండ్లి నలుగమ్మా
అసూయ ద్వేషాలే సుగంధ ద్రవ్యమమ్మా
నెత్తుటి ధారలే పెండ్లి చీరమ్మా
ముళ్ళ కిరీటమే పెండ్లి ముసుగమ్మా
ప్రకాశ మయమై నిర్మలమయమై
పరిశుద్ధ క్రియలై నడిచేవమ్మా ॥బంగారు॥

3. కల్వరి కొండే పెళ్ళి పీటమ్మా



దేవుని దూతలే పెండ్లి సాక్షులమ్మా
సిలువ దండనే పెండ్లి సూత్రమమ్మా
దూషణ క్రియలే పెండ్లి అక్షింతలమ్మా
సువర్ణ మయమై స్వచ్ఛమైన
స్పటికంవోలె మెరిసేవమ్మా ॥బంగారు॥

# 47

॥ప॥ యేసయ్యా నా యేసయ్యా ఎపుడయ్యా నీ రాకడ
రమ్ము రమ్ము యేసునాథ వేగమె రారమ్ము
ఆమెన్ ఆమెన్ హల్లెలూయ ఆమెన్ హల్లెలూయ

1. చూచుటకెన్నో వింతలున్నవి ఈ భువిలోన
చూడగ ఎందరో ఘనులున్నారు ఈ ధరలోన
ఏమి చూచిన ఎవరిని చూచిన ఫలమేమి
నా కన్నులారా నిన్ను చూడాలి యేసయ్యా ॥రమ్ము॥

2. నా రూపమే మారునంట నిన్ను చూచువేళ
నిన్ను పోలి ఉండెదనంట నీవు వచ్చువేళ
అనంతమైన నీ రాజ్యమే నా స్వదేశమయ్యా
అందుండు సర్వసంపదలన్నీ నా స్వంతమయ్యా॥ ॥రమ్ము॥

3 అమూల్యమైన రత్నములతో అలంకరింపబడి
గొర్రెపిల్ల దీపకాంతితో ప్రకాశించుచున్న
అంధకారమే లేని ఆ దివ్యనగరమందు
అవధులు లేని ఆనందములో నీతో నుండెదను ॥రమ్ము॥

# 48

॥ప॥ యుద్ధము యెహోవాదే యుద్ధము యెహోవాదే
యుద్ధము యెహోవాదే

## 54

॥ప॥ స్తుతించెదను – నిన్ను నేను మనసారా
భజించెదను – నేను నిన్ను దినదినము
స్తోత్రార్హుడవు – నీవే ప్రభూ
సమస్తము నీ కర్పించెదను

1. పూజార్హుడవు – పవిత్రుడవు
పాపిని క్షమియించె – మిత్రుడవు
పరము చేర్చి – ఫలములిచ్చే
పావనుడగు మా – ప్రభువు నీవే ॥స్తుతి॥

2. కృపా కనికరములు – గల దేవా
కరుణ జూపి – కనికరించు
కంటిరెప్పవలె – కాపాడు
కడవరకు మమ్ము – కావుమయ్యా ॥స్తుతి॥

3. సర్వశక్తి గల – మా ప్రభువా
సజీవ సాక్షిగ – చేయుమయా
స్థిరపరచి మమ్ము – బలపరచుము
సదా నీకె స్తోత్రాలర్పింతున్ ॥స్తుతి॥

## 55

॥ప॥ ఎటు చూచినా యుద్ధ సమాచారాలు
ఎటు చూచినా కరువు భూకంపాలు
ఎటు చూచినా దోపిడి దౌర్జన్యాలు
ఎటు చూచినా ఎన్నో అత్యాచారాలు
ఓ సోదరా ఓ సోదరీ రాకడ గురుతులని తెలుసుకో
తినుటకు త్రాగుటకు ఇది సమయమా



2. బేతనీయ మరియలాగా నీ సన్నిధి చేరెదను
నీ వాక్యమును నేను ధ్యానించెదను
ఎడతెగక నీ సన్నిధి చేరెదను ॥మా॥

3. నీ దివ్యసన్నిధి నాకు మధురముగా ఉన్నదయ్యా
పరలోక ఆనందం పొందెదను
ఈ లోకమును నేను మరిచెదను ॥మా॥

## 50

॥ప॥ మెనే మెనే టెకెల్ ఉఫార్సీన్
వ్రాసెను శాసనం దేవుని చేతితో
దేవుని త్రాసులో నీవు తేలిపోదువు

1. న్యాయమైన త్రాసులో నిను తూచును
ఆజ్ఞలనే రాళ్ళు వేసి తేల్చును
రాజగు  బెల్షెజరు తేలిపోయెను
మరి నీ గతి ఏమౌతుందో తెలుసుకో ॥మెనే॥

2. సౌలు రాజు తేలిపోయెను
ఆహాబు రాజు తేలికూలెను
నీ క్రియలను బట్టి తీర్పు తీర్చును
మరి నీ గతి ఏమౌతుందో తెలుసుకో ॥మెనే॥

3. ఘనుడవైన అల్పుడవైన
ఈ లోకమేలే అధిపతివైనా
క్రీస్తు న్యాయపీఠము ఎదుట
మరి నీ గతి ఏమౌతుందో తెలుసుకో ॥మెనే॥

## 51

॥ప॥ ప్రభువా కాచితివి ఇంతకాలం
చావైన బ్రతుకైన నీ కొరకే దేవా
నీ సాక్షిగ నేను జీవింతునయ్యా

1. కోరి వలచావు నా బ్రతుకు మలిచావయ్యా
మరణ చాయలన్నింటిని విరచావయ్యా
నన్ను తలచావులే మరి పిలిచావులే
నీ అరచేతిలో చెక్కుకున్నావులే ॥ప్రభువా॥

2. నిలువెల్ల ఘోరపు విషమేనయ్యా
మనిషిగ పుట్టిన సర్పానయ్యా
విషము విరిచావులే పాపం కడిగావులే
నను మనిషిగ ఇలలోన నిలిపావులే ॥ప్రభువా॥

3. బాధలు బాపితివి నీవేనయ్యా
నా కన్నీరు తుడిచితివి నీవేనయ్యా
నన్ను దీవించితివి నన్ను పోషించితివి
నీ కౌగిలిలో నను చేర్చుకున్నావులే ॥ప్రభువా॥

## 52

॥ప॥ పిలచుచున్నాడు ప్రియమైన యేసు
పరిశుద్ధ స్థలమునకు ఎంత పాపివైనా
ప్రేమించినాడు నీ జీవితమును
ఏ భేధము లేక వేగమే రారండి
నీవు నీ యింటివారు నీతోనే ఉండువారు
నిజమైన దేవుడని విశ్వసించుటకు ॥పిలచు॥

1. వెలుగై యున్నవాడు నీ చీకటి తొలగిస్తాడు
మంచి గంధపు మాటల నీ మదిలో కురిపిస్తాడు
రా.....ఏ రోగివైననూ నీ పాపాలు కడుగును
మారుమనస్సు పొంది ప్రేమ కలిగియుండి
ప్రభుయేసు దేవుడని సాక్ష్యమిచ్చుటకు ॥పిలచు॥



2. మేడిచెట్టు ఎక్కి మరుగై యుండలేవు
యేసు వచ్చు వేళ నిదురించకు ప్రభుని మరచి
రా.....దిగిరమ్ము క్రిందకి ఏ అధికారివైననూ
యేసు నీ యింటికి వచ్చి నేడే రక్షణ ఇచ్చి
పరలోక రాజ్యములో నిన్ను చేర్చుటకు ॥పిలచు॥

## 53

॥ప॥ నీ వాక్యమే నన్ను బ్రతికించెను
బాధలలో నెమ్మది నిచ్చెను
కృపాశక్తి దయా సత్య సంపూర్ణుడా
వాక్యమైయున్న యేసు వందనమయ్యా ॥నీ వాక్య॥

1. జిగటగల ఊబి నుండి లేవనెత్తెను
సమతలమగు భూమిపై నన్ను నిలిపెను
నా పాదములకు దీపమాయెను
సత్యమైన మార్గములో నడుపుచుండెను ॥నీ వాక్య॥

2. వాడిగల రెండంచుల ఖడ్గము వలెను
నాలోని సర్వమును విభజించి శోధించి
పాపమాలిన్యము తొలగించి వేయుచూ
అనుక్షణము క్రొత్త శక్తి నిచ్చుచున్నది ॥నీ వాక్య॥

3. శత్రువును ఎదుర్కొనే సర్వాంగ కవచమై
యుద్ధమునకు సిద్ధమనస్సు నిచ్చుచున్నది
అపవాది వేయుచున్న అగ్నిబాణములను
ఖడ్గము వలె అడ్డుకొని ఆర్పివేయుచున్నది ॥నీ వాక్య॥

అబద్దికులు అరచే రోజు – దొంగలంత దొర్లే రోజు
ఆ రోజు శ్రమ నుండి తప్పించే నాథుడు లేడు ॥అదే॥

5. పిల్లజాడ తల్లికి లేక – తల్లి జాడ పిల్లకు లేక
చెట్టుకొకరు పుట్టకొక్కరై – అనాథలై అరచే రోజు
ఆ రోజు శ్రమ నుండి తప్పించే నాథుడు లేడు ॥అదే॥

6. ఓ మనిషి యోచింపవా – నీ బ్రతుకు ఎలా ఉన్నదో
బలము చూచి భంగపడకుమా
ధనము చూచి దగా పడకుమా
ఆ రోజు శ్రమ నుండి తప్పించే నాథుడు లేడు ॥అదే॥

## 60

॥ప॥ స్తుతులకు పాత్రుడా స్తుతించుచున్నాను నజరేయుడా
నా హృదిలో నీ సన్నిధిలో మరువక విడువక స్తుతించుచున్నాను

1. సాగిలపడితిని నీ సన్నిధిలో ఘనుడా నీ కొరకు
నీవు నాకై చేసిన మేలుల కొరకై సాగిలపడితినయ ॥స్తుతు॥

2. నీ సన్నిధిలో నిలచితి నేను నీ సాక్షిగా
నీవు పిలచిన పిలుపును ప్రచురము చేయ నిలచితి సాక్షిగా

3. పాడుచుంటిని నీ సన్నిధిలో ఆత్మతో సత్యముతో
నేను ఆడుచుంటిని ఆనందముతో గంతులు వేయుచు ॥స్తుతు॥

4. భజనలు చేసెద నీ సన్నిధిలో ఘనుడా నీ కొరకు
భజియింతును భజియింతును ఘనుడా నీ కొరకు ॥స్తుతు॥

## 61

॥ప॥ సూర్యుని ధరించి చంద్రుని మీద నిలచి
ఆకాశంలో కనిపించె ఈమె ఎవరు



1. మందసం ఈ ప్రజలు గుడారములో నివసిస్తుండగా
యోవాబు నీ సేవకులు దండులో ఉండగను
తినుటకు త్రాగుటకు భార్యతో ఉండుటకు
ఇది సమయమా ఇది సమయమా అని
ఆనాడు ఊరియా దావీదు నడిగాడు
ఈనాడు నిన్ను కూడా ప్రభువు అడుగుచున్నాడు ॥ఎటు॥

2. నా పితరులు యొక్క సమాధులుండు పట్టణము
పాడైపోయేను పాడైపోయెను
యెరుషలేము గుమ్మములు అగ్నిచేత
కాల్చబడగా సంతోషముగా ఉండుటకు
ఇది సమయమా అని ఆనాడు నెహెమ్యా
ఫరో రాజు నడిగాడు ఈనాడు నిన్ను కూడా
ప్రభువు అడుగుచున్నాడు ॥ఎటు॥

## 56

॥ప॥ ఎంతైనా నమ్మదగిన దేవుడవయ్యా
నా పక్షమున యుద్ధమాడు శూరుడయ్యా
తొట్రుపడే ప్రాయములో నేనుండగా
నా కేడెము ఆధారము నా యేసయ్యా
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ

1. ఎల్లప్పుడు ప్రభువు నిన్ను విడనాడడు
యవ్వన కాలమున కాడిమోయు నరునికి మేలు
కృపని బట్టి జాలిపడే నా దేవుడు
నా ప్రార్థనకు చెవియొగ్గే నీతిసూర్యుడు ॥హల్లె॥

2. క్షమనొందని దోషినని అనుకొనవద్దు
నన్ను కాదనుకొని నిన్ను కూడా పిలచుచున్నాడు
సిగ్గువీడి బిడియపడక ప్రభుని వేడు
ఆపదలో అండైన మహాదేవుడు ॥హల్లె॥

## 57

॥ప॥ సిలువలో సాగింది యాత్ర కరుణామయుని దయగల పాత్ర
ఇది ఎవరికోసమో ఈ జగతి కోసమే ఈ జనుల కోసమే

1. పాలుగారు దేహముపైన పాపాత్ముల కొరడాలెన్నో
నాట్యమాడినాయి నడివీధిని నడిపాయి
నోరు తెరువలేదాయె ప్రేమ బదులు పలుక లేదాయే ప్రేమ ॥ఇది॥

2 వెనుక నుంచి తన్నింది ఒకరు తన ముందు
నిలిచి నవ్వింది మరియొకరు బంతులాడినారు
పలు బాధలు పెట్టారు ॥నోరు॥ ॥ఇది॥

3. చెళ్ళుమని కొట్టింది ఒకరు తన మోముపైన
ఊసింది మరియొకరు గేలిచేసినారు పరిహాస
మాడినారు ॥నోరు॥ ॥ఇది॥

## 58

॥ప॥ సమయమిదే సమయమిదే సంఘమ సమయమిదే
సీయోనులో చేరుటక సంఘమ సమయమిదే

1. చూడుము భూమిమీద పాప చీకటి క్రమ్మియున్నది
జ్యోతి వలె జీవించు జీవవాక్యము పట్టుకుని ॥సమయ॥

2. ధూళి దులుపుకొనుము నీ మెడకట్లు విప్పుకొనుము
సుందరమైన వస్త్రం వేగం ధరించి సిద్ధపడుము ॥సమయ॥



3. నిలువుము సత్యముకై సువార్తకు పోరాడుము
సేవను చేసి నీవు త్యాగం చేయుము ప్రాణమును ॥సమయ॥

4. సీయోను శత్రువులు సిగ్గుపడుదురు నిశ్చయముగా
సీయోను నీ పరుగు తుదముట్టించుము త్వరితముగా ॥సమయ॥

5. సీయోనులో వసించు సర్వశక్తుడు నీ ద్వారా
శోధింప ఈ దినము మార్పునొందుము స్ఫటికముగా ॥సమయ॥

6. పిలుపుకు తగినట్లుగా నీవు నడువుము ప్రభుయేసుతో
ప్రేమలోనే నిలువుము నిత్యజీవము చేపట్టుము ॥సమయ॥

7. సీయోను రారాజు నిన్ను చూచి ఏతెంచెదరు
మహిమగల కిరీటం నీకు ఆయన ఇచ్చెదరు ॥సమయ॥

## 59

॥ప॥ అదే అదే ఆరోజు – ఏసయ్య ఉగ్రత రోజు
ఏడేండ్ల శ్రమల రోజు – పాపులంత ఏడ్చేరోజు

1. వడగండ్లు కురిసే రోజు – భూమి సగం కాలే రోజు
నక్షత్రములు రాలే రోజు – నీరు చేదు అయ్యే రోజు
ఆ నీరు సేవించిన మనుషులంతా చచ్చే రోజు ॥అదే॥

2. సూర్యుడు నలుపయ్యే రోజు – చంద్రుడు ఎరుపయ్యే రోజు
భూకంపం కలిగే రోజు – దిక్కులేక అరచే రోజు
ఆ రోజు శ్రమ నుండి తప్పించే నాథుడు లేడు ॥అదే॥

3. మిడతల దండొచ్చే రోజు – నీరు రక్తమయ్యే రోజు
కోపాగ్ని రగిలే రోజు – పర్వతములు పగిలే రోజు
ఆ రోజు శ్రమ నుండి తప్పించే నాథుడు లేడు ॥అదే॥

4. వ్యభిచారులు ఏడ్చేరోజు – మోసగాళ్ళు మసలే రోజు

2 ఎడ్లకు బదులు మాదు పెదవులు స్తుతి యాగముగ సిద్దము దేవా
ఏమివ్వగలను నీ సన్నిధిలోన
తైలములను బలి పశువులను నీ ముందుకు తేనా
ఎంచి చూడయ తెంచి చూడగ నావన్నీ నీవే దేవా ॥అవే॥

3. మరణము నుండి మాలిన్యము నుండి పాపము
నుండి పలు భయముల నుండి
విడిపించితివి నను నడిపించితివి
పాపపు చెర సంకెళ్ళను తెంచి కరుణించితివి
ఎంచి చూడయ తెంచిచూడగ నావన్నీ నీవే దేవా ॥అవే॥

# 66

॥ప॥ కుమ్మరీ.....ఓ కుమ్మరీ....జగదుత్పత్తిదారీ....
జిగట మన్నయిన నా వంక - చల్లగ చూడుమయా ॥కుమ్మరీ॥

1. పనికి రాని పాత్రననీ - పారవేయకుమా
పొంగి పొరలు పాత్రగా - నన్ను నింపుమయా ॥కుమ్మరీ॥

2. సువార్తల్లోని పాత్రలన్నీ - శ్రీయేసునే పొగడుచుండ
సాక్షిగ నుండు పాత్రగ చేసి - సత్యముతో నింపుము తండ్రీ ॥కుమ్మరీ॥

3. విలువలేని పాత్రను నేను - కొనువారు లేరెవ్వరూ
వెలలేని నీదు రక్తంబుతో - వెలుగొందు పాత్రగ జేయుమయ్యా॥కుమ్మరీ॥

4. ఆటంకముల నుండి తప్పించి నన్ను - ఎల్లప్పుడు కావుమయ్యా
పగిలియున్న పాత్రను నేను - సరిచేసి వాడుమయ్యా ॥కుమ్మరీ॥

# 67

॥ప॥ ఝుంటి తేనె దారలకన్నా యేసు నామమే మధురం
యేసయ్య సన్నిధిని మరువజాలను
జీవిత కాలమంతా ఆనందించెద
యేసయ్య నే ఆరాదించెద ॥ఝుంటి॥



1. ఆది అపోస్తులుల ఉపదేశములను మకుటముగా
ధరించియున్న క్రొత్త నిబంధన సంఘమే ॥సూర్యుని॥

2. ఆత్మల భారం ఆత్మాభిషేకం ఆత్మ వరములు
కలిగియున్న మహిమ కలిగిన సంఘమే ॥సూర్యుని॥

3.. జయ జీవితము ప్రసవించుటకై వేదన పడుచు
సాక్షియైయున్న కృపలో నిలచిన సంఘమే ॥సూర్యుని॥

# 62

॥ప॥ కొంతసేపు కనబడి అంతలోనే మాయమయ్యే
ఆవిరి వంటిదిరా ఈ జీవితం లోకాన కాదేది శాశ్వతం
యేసే నిజ దేవుడు నిత్య జీవమిస్తాడు
మరణమైన జీవమైన నిన్ను విడువడు

1. ఎదురొతారెందరో నీ పయనంలో
నిలచేది ఎందరో నీ అక్కరలో
వచ్చేదెవరు నీతో మరణము వరకు
ఇచ్చేదెవరు ఆపై నిత్యజీవము నీకు ॥యేసే॥

2. చెమటోడ్చి సుఖము విడచి కష్టములోర్చి
ఆస్తులు సంపాదించినా శాంతి ఉన్నదా
ఈ రాత్రే దేవుడు నీ ప్రాణమడిగితే
సంపాదన ఎవరిదగునో యోచించితివా ॥యేసే॥

3. నీ శాపం తాను మోసి పాపం తీసి
రక్షణ భాగ్యము నీకై సిద్ధము చేసి

విశ్రాంతి నీయగా నిన్ను పిలువగా
నిర్లక్ష్యం చేసి నీవు తప్పించుకుందువా ॥యేసే॥

## 63

॥ప॥ క్రీస్తు సాక్షిగా నీవు ఉంటావా
నీదు సాక్ష్యము నిలుపుకుంటావా
అన్యజనుల మధ్యన క్రీస్తు మధురనామము
నీ వలన దూషింపబడుచున్నదా
నీ క్రియల వలన అవమానం పొందుచున్నదా

1. యవ్వనుడు యేసపు ఐగుప్తు దేశమందున
యెహోవాను ఘనపరిచాడు
పోతెఫరు భార్య యొక్క కామ క్రోధ చేష్టలకు
లొంగక తప్పించుకున్నాడు తన సాక్ష్యము నిలుపుకున్నాడు॥క్రీస్తు॥

2. చెరలోనున్న యూదా దాసి సిరియా దేశమందున
యెహోవాను ఘనపరిచింది
కుష్ఠురోగి నయమానును షోమ్రోనుకు వెళ్ళమన్నది
ఎలీషా ప్రవక్త యొద్దకు తన సాక్ష్యము నిలుపుకున్నది ॥క్రీస్తు॥

3. దైవజనుడు దానియేలు బబులోను దేశమందున
యెహోవాను ఘనపరిచాడు
తన దేవునికే తప్ప అన్యమైన ప్రతిమలకు
ఏమాత్రం మ్రొక్కనన్నాడు తన సాక్ష్యము నిలుపుకున్నాడు॥క్రీస్తు॥



## 64

॥ప॥ ఆశలన్నీ నీ మీదనే తీర్చవా ప్రభూ నా ఆశలన్నీ నీ మీదనే తీర్చవా ప్రభూ
నిరీక్షణ కలిగి ఎదురుచూచుచుంటిని
చెదరిన మనస్సు నలిగిన హృదయం
ఎండిన ఎముకనై నేనుంటిని

1. పక్షిరాజు యవ్వనం వలె నూతన పరుచుమా
అలయక సొలయక పరుగెత్తెద సేవలో
నీ కొరకై ఆశ కలిగినట్టి వారు ధన్యులు
గుప్పిలి విప్పినా కోరిక తీర్చుమా ॥ఆశ॥

2. వెలుగునిచ్చు జ్యోతినై ఉండాలని
లోకమునకు ఉప్పునై బ్రతకాలని
రోగులకే ఔషదం అవ్వాలని
జీవజలపు నదిగ నేను ప్రవహించాలని ॥ఆశ॥

3. మందుచున్న సంఘములను ప్రభుకొరకై కట్టెద
కోట్లాది ఆత్మలను సిలువ చెంత చేర్చెద
దిక్కులేని వారికి ఆదరణగ నుండెద
కడవరకు నీ ప్రేమను లోకమంత చాటెద ॥ఆశ॥

## 65

॥ప॥ అవే మాకున్నవి అవే మాకున్నవి
వినగల చెవులు కనగల కనులు
నీ కృప చాటే స్తుతి గీతములు
విరిగి నలిగిన హృదయము నుండి వలచిన కన్నీరు

1. ఇచ్చినవన్నీ నీవే దేవా ఉన్నవన్నియు నీ ఈవులు దేవా
ఈనాటి దినము నీ దానము దేవా
నాదు జీవము నాకున్న స్వరము నీకృప దేవా
ఎంచిచూడయ తెంచిచూడగ నావన్నీ నీవే దేవా ॥అవే॥

12. శవమును మోసుకు పోవుచుండగా రెండవ రాకడ
మధ్యలో శవము లేచిపోవును రెండవ రాకడ
13. బడిలో పిల్లలు చదువుచుండగా రెండవ రాకడ
అందులో కొందరు ఎత్తబడుదురు రెండవ రాకడ
14. తప్పవు తిప్పలు తక్కిన వారికి రెండవ రాకడ
తప్పుకొనుటకు తావే లేదు రెండవ రాకడ
15. నదిలో నీళ్ళు రక్తం అగును రెండవ రాకడ
త్రాగాలంటే నీరే దొరకదు రెండవ రాకడ

## 71

॥ప॥ దినమెల్ల నేపాడినా, కీర్తించినా నీ ఋణము నే తీర్చగలనా
కొనియాడి పాడి నీ సాక్షిగా నే ఇలలో జీవించనా ఇలలో జీవించనా
1. గాయపడిన సమయాన, మంచి సమరయునిలా
నా గాయాలు కడిగిన దేవా
ఆకలయిన వేళలో ఆహారమిచ్చి
నన్నూ పోషించి, నావు దేవా
నిన్ను విడువనూ ఎడబా....యనని నా యేసయ్యా॥దిన॥
2. నా బలహీనత యందు నా సిలువను మోస్తూ
నిన్ను పోలి, నేను నడిచెదన్
వెనుకున్నవి మరిచి, ముందున్న వాటికై సహనముతో పరుగెత్తదన్
ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము నే పొందాలని

## 72

॥ప॥ తల్లిలా లాలించునూ తండ్రిలా ప్రేమించునూ
ముదిమి వచ్చువరకు ఎత్తుకొని ముద్దాడునూ
చంకనెత్తుకొని కాపాడునూ యేసయ్యా ॥తల్లిలా॥
1. తల్లియైన మరచునేమో నేను నిన్ను మరువనూ
చూడుము నా అరచేతులలో నిన్ను చెక్కి యున్నాను



1. యేసయ్య నామమే బహు పూజనీయము
నాపై దృష్టి నిలిపి సంతృప్తిగా నను ఉంచి
నన్నెంతగానో దీవించి
జీవజలపు ఊటలతో ఉజ్జీవింప చేసెనే ॥ఝుంటి॥
2. యేసయ్య నామమే బలమైన దుర్గము
నా తోడై నిలచి క్షేమముగా నను దాచి
నన్నెంతగానో కరుణించి
పవిత్ర లేఖనాలలో ఉత్తేజింపచేసెనే ॥ఝుంటి॥
3. యేసయ్య నామమే పరిమళ తైలము
నాలో నివసించి సువాసనగా నను మార్చి
నన్నెంతగానో ప్రేమించి
విజయోత్సవాలతో ఊరేగింపజేసెనే ॥ఝుంటి॥

## 68

॥ప॥ రేయింబవళ్ళలోన వెళ్ళేటి త్రోవలోన ॥2॥
ఏసయ్య నేల మరతువు నీవు క్షణంబులోన లోకంబు విడుతువు
1. ఎక్కడికోయి నీవు యాత్రాపోయేది నీవు ॥2॥
నీ ఇల్లు స్థిరము కాదు ఒళ్ళు మరచెదవు ॥2॥
ఈ లోకం నీది కాదు పరదేశివే నీవు
వచ్చిన దారినే వచ్చిన దారినే వెళ్ళిపోవాలి ॥రేయి॥
2. సైతాను దారిలోన చుట్టు ఎడారినీకు ॥2॥
ఇరుకైన దారిలోన బరువైన కాడిమోయ ॥2॥
ప్రధాన ఖడ్గముతో బయలుదేరాలి
ప్రభుయేసుని ప్రార్థించి పూజించి సేవింపరారే ॥రేయి॥

## 69

॥ప॥ క్రైస్తవుండా కదలిరావయ్యా కలుషాత్ములకు ఈ సిలువశక్తిని
చాటవేమయ్యా ఎండ వానలనియు జడిసి ఎంతకాలము మూలనుందువు॥

కండలను ప్రేమింతువేమయ్యా ఈ మట్టికండలు ఎంత పెంచిన మట్టికేనన్నా

1. వసుధలో ప్రజలెల్లరు ఏసు – వాక్యంబు విని క్షుద్బోధగొని వాదించు చుండగను – మిషనులెల్ల మిషలచేత మిట్టపడుచు వాదములచే ఏసుబోధను మరచినారన్నా నీవెంత కాలము వారి చెంతవుందువోరన్నా ॥క్రైస్తవుండా॥

2. సత్యవాక్యము సంతలో దులిపి బోధకుల దొరల భత్యములపై భ్రాంతులు నిలపి – చిత్రమగు అనుకూల బోధలు చేసి ప్రజలను మోసగించే సూత్రదారుల చేరరాదయ్యా సుఖభోగమిడిచి సత్యవాక్యము చాటరావయ్యా ॥క్రైస్తవుండా॥

3. శక్తిహీనుడవందు వేమయ్యా సౌజన్యమగు శుద్ధాత్మశక్తిని పొందుకొనుమయ్యా – భక్తిహీనత పారద్రోలి భ్రష్టమనసు బయలుపరచి – శక్తితో సువార్త చాటుదువు సువార్తచే జయమొంది ఆత్మల రక్షించెదవు ॥క్రైస్తవుండా॥

4. నీతికై భక్తాదిపరులెల్లా – నిజ విశ్వాసము నిలుపకొన పోరాడిరే చాలా – కత్తిపోటులు రాళ్ళదెబ్బలు కరకుగల రంపములు కోతలు– బెత్తముల కొరడాల దెబ్బలు పైబడి చేర్చే దేహము వాలలాడెను రక్తము భూమిపై ॥క్రైస్తవుండా॥

5. దూతలకు లేనట్టి పరిచర్య ఓ ప్రియ సఖుడా ఖ్యాతిగా నీకిచ్చె గ్రందంబు – భీతియేల వినుము గ్రంథము తేనెవలె మధురముగా నుండును జ్ఞానము నీకబ్బునో హితుడా జ్ఞానంబునొంది స్వామిని సేవించుమో సఖుడా ॥క్రైస్తవుండా॥

6. ఆది సంఘము నార్పుటకు నెంచి – ఆదుష్ట నీరో అధిపతి చెలరేగి గర్వించి ఆది క్రైస్తవ భక్తుల స్థంభముల గట్టి తారు పూసి అగ్నిని ముట్టించి కాల్వంగ ఆ సంఘ మెచ్చె అధిపతి అప్పుడే నశియించే ॥క్రైస్తవుండా॥



## 70

॥ప॥ అదిగో అదిగో అదిగో అదిగో రెండవ రాకడ
అది ఉప్పెన లాగ వస్తుందండి రెండవ రాకడ

1. ప్రళయం వలె వచ్చునండి రెండవ రాకడ
అది పరిశుద్ధుల కొరకేనండి రెండవ రాకడ

2. మంగళ ధ్వనులు మింటగ మ్రోగను రెండవ రాకడ
ప్రదాన దూత శబ్దముతోను రెండవ రాకడ

3. మేఘూరూఢుడై వచ్చును యేసు రెండవ రాకడ
ఎవరికి వారే ఎత్తబడుదురు రెండవ రాకడ

4. శబ్దం విన్నా సోదరులంతా రెండవ రాకడ
ఎవరికి వారే ఎత్తబడుదురు రెండవ రాకడ

5. మిగిలిన వారికి ముప్పతిప్పలు రెండవ రాకడ
తప్పుకొనుటకు తావే లేదు రెండవ రాకడ

6. ఆకాశమందు వింతలు కల్గును రెండవ రాకడ
శక్తులు కదలి మింటను రాలును రెండవ రాకడ

7. భరించలేని బాధలు కలుగును రెండవ రాకడ
చద్దామన్నా చావేరాదు రెండవ రాకడ

8. సూర్య చంద్రులు చీకటి కలుగును రెండవ రాకడ
ఎక్కడ చూచిన అంధకారమే రెండవ రాకడ

9. ఇద్దరు తిరగలి విసురుచుండగ రెండవ రాకడ
అందులో ఒకరు ఎత్తబడుదురు రెండవ రాకడ

10. ఇద్దరు పొలములో పనికి వెళ్ళగా రెండవ రాకడ
అందులో ఒకరు ఎత్తబడుదురు రెండవ రాకడ

11. బస్సులో డ్రైవరు ఎగిరిపోవును రెండవ రాకడ
బస్సు గుంటలో బోల్తాపడును రెండవ రాకడ

## 78

॥ప॥ కృపవెంబడి కృప పొందితిని నీ కృపలో తలదాచితిని
యేసయ్యా హల్లెలూయ
క్షమ వెంబడి క్షమ పొందితిని నీ క్షమలో కొనసాగితిని
మెస్సియ్యా హల్లెలూయ
కృపా సత్య సంపూర్ణుడా క్షమా ప్రేమ పరిపూర్ణుడా ॥కృప॥

1. పాపములో పరితాపమును పరితాపములో పరివర్తనను
పరివర్తనలో ప్రవర్తనను ప్రవర్తనలో పరిశుద్ధతను
ప్రసరించెనూ పరిశుద్ధాత్ముడు
ప్రసరించెను శిలువ రక్షణలో ॥కృప॥

2. ఆత్మలో దీనత్వమును దీనత్వంలో సాత్వీకతను
సాత్వీకతలో మానవత్వమును మానత్వంలో దైవత్వమును
ప్రసరించెనూ పరిశుద్ధాత్ముడు
ప్రసరించెను దైవరక్షణలో ॥కృప॥

## 79

॥ప॥ వినువీధి నుండి వినబడెనొక వార్తా
విశ్వమంత సంతసించు వింతైన వార్త
విన్నారు ఆ గొల్లలూ విశ్వసించారు ఆ జ్ఞానులూ
లోకానికిదియే శుభవార్తా
మనకు లేదింకా ఇంతకన్న ఘనవార్తా
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
హల్లెలూయ హల్లెలూయ

1. వడిగా వడివడిగా నడిచారు వారంతా
కలిగిన విలువైన కానుకలతో ప్రభుచెంత
పరరాజు తనయుని శుభవార్తా
వాడవాడలా చాటిరి బ్రతుకంతా ॥హల్లె॥



నీ పాదము తొట్రిల్ల నియ్యను నేను
నిన్ను కాపాడు వాడు కునుకడు నిదురపోడు
అని చెప్పి వాగ్దానము చేసిన యేసయ్యా ॥తల్లిలా॥

2. పర్వతాలు తొలగవచ్చు తత్తరిల్లు మెట్టలన్నీ
వీడిపోదు నాకృప నీకూ నా నిబంధనా తొలగదూ
దిగులు పడకు భయపడకు నిన్ను విమోచించెద
నీదు భారమంత మోసి, నాదు శాంతి నొసగెద
అని చెప్పి వాగ్దానము చేసిన యేసయ్యా ॥తల్లిలా॥

## 73

॥ప॥ ఎవరికి ఎవరు ఈలోకంలో చివరికి యేసే పరలోకంలో
ఎవరికి ఎవరు ఈ లోకంలో

1. ఎవరెవరో ఎదురౌతుంటారు
ప్రాణానికి నా ప్రాణం అంటారు
కష్టాలలో వారు కదలిపోతారు
కరుణ గల యేసు నాతో ఉంటాడూ ॥ఎవరికి॥

2. ధనము నీకుంటే అందరూ వస్తారు
దరిద్రుడవైతే దరికెవ్వరు రారు
ఎవరిని నమ్మినా ఫలితము లేదురా
యేసుని నమ్మితే మోక్షముందిరా ॥ఎవరికి॥

3. మనుష్యుల సాయం వ్యర్థమురా
రాజుల నమ్మిన వ్యర్థమురా
యెహోవాను ఆశ్రయించుట
యెంత మేలు ఎంతో మేలు ॥ఎవరికి॥

## 74

॥ప॥ మారని దేవుడవు నీవేనయ్యా
మరుగైయుండలేదు నీకు యేసయ్యా

సుదులైనా సుడిగుండాలైనా
వ్యధలైనా వ్యాధి బాధలైనా
మరుగై యుండలేదు నీకు యేసయ్యా

1. చిగురాకుల కొసలనుండి జారిపడే మంచులా
నిలకడలేని నా బ్రతుకును మార్చితివే
మధురమైన నీ ప్రేమను నే మరువలేనయ్యా
మరువని దేవుడవయ్యా మారని యేసయ్యా ॥మారని॥

2. నా జీవిత యాత్రలో మలుపులెన్నో తిరిగినా
నిత్యజీవ గమ్యానికి నను నడిపించితివే
నిలిచి ఉందునయ్యా నిజదేవుడవనుచు
నన్ను చూచినావయ్యా నన్ను కాచినావయ్యా ॥మారని॥

# 75

॥ప॥ అదిగో అంజూరమూ ఓ క్రైస్తవా చిగురించెను చూడుము
ఇదిగో నేను త్వరగా వత్తును సిద్ధపడుడి తన స్వరమును వినగా ॥అదిగో॥

1. నూట ఇరువది సంవత్సరములు చాటెను నోవాహు దేవుని మాటలు
పాటించక ప్రభు మాటను వారలు
నీటిలో మునిగిరి పాఠము మీకిది ॥అదిగో॥

2. జ్ఞాపక ముంచుము లోతు సతీమణి
శాపనగర ప్రియ స్నేహితురాలు
ఆపద నెరిగియు ఆశలు వీడక
నాశన మొందెను పాఠము మీకిది ॥అదిగో॥

3. లోకము మోసము రంగుల వలయం
నాశన కూపము నిరతము శోకము
యేసే మార్గము సత్యము జీవము
యేసుని రాజ్యము నిత్యానందము ॥అదిగో॥



# 76

॥ప॥ ఊహించలేని మేలులతో నింపినా
నా యేసయ్యా నీకు నా వందనం
వర్ణించగలనా నీ మేలులన్
వివరింప గలనా నీ కార్యముల్ ॥ఊహించ॥

1 నా ప్రాణమా నా అంతరంగమా
యెహోవా నామమును సన్నుతించుమా
యేసయ్య చేసిన ఉపకారములలో దేనిని నీవు మరువకుమా॥ఊహించ॥

2. మేళ్ళతో నా హృదయం తృప్తిపరచినావు
రక్షణా పాత్రనిచ్చి నిను స్తుతియింతును
ఇశ్రాయేలు దేవుడా నా రక్షకా స్తుతియింతుమా నీనామము॥ఊహించ॥

3. నా హీనస్థితిని మార్చినావు నీవు
నా జీవితానికి విలువ నిచ్చినావు
నీ కృపతో నన్ను ఆవరించినావు
నీ సన్నిధి నాకు తోడు నిచ్చినావు ॥ఊహించ॥

# 77

॥ప॥ నీ ఆరాధనా హృదయ ఆరాధనా
ఆత్మతో సత్యముతో
ఆరాధించెదనూ ఆరాధించెదనూ
ఆరాధనా క్రీస్తు ఆరాధనా ఆరాధనా యేసు ఆరాధనా ॥నీ ఆరా॥

1. అరుణోదయమున ఆరాధనా – సూర్యాస్తమయమున ఆరాధనా
దినమెల్ల నీ నామము కీర్తించినా నా ఆశ తీరునా ॥నీ ఆరా॥
ఆరాధన – క్రీస్తుఆరాధనా – ఆరాధన – యేసు ఆరాధనా

2. స్తోత్రము చేయు పెదవులతో తంబుర సితార నాదంతో
విరిగి నలిగిన హృదయంతో ఆరాధనకు కూడెదము ॥నీ ఆరా॥
ఆరాధన – క్రీస్తుఆరాధనా – ఆరాధన – యేసు ఆరాధనా

నీవే నా సర్వం నీవే నా(శయము ॥నా ప్రియు॥

1. ప్రధాన పాపినీ పశుప్రాయుడను
పందివలె పొర్లానూ కుక్కవలె తిరిగినాను
అయినా ప్రేమించావు పాపాలు క్షమించావు
కుమారుడా అన్నావూ పరిచర్య చేయమన్నావు
నా కుమారుడా అన్నావూ నా పరిచర్య చేయమన్నావు ॥నాప్రియు॥

2. ఏ మంచి లేదయ్యా నన్నూ ప్రేమించుటకు
ఏమిచ్చి నీ ఋణము తీర్చనయ్యా ఏమీలేని దరిద్రుడను
నిరుపేదను నేను ఏమివ్వలేనయ్యా
నిన్నే స్తుతించెదనయ్యా నీ పరిచర్య చేసెదనయ్యా ॥నా ప్రియు॥

## 85

॥ప॥ నీ కృపా నాకు చాలునూ నీ కృప లేనిదే నే బ్రతుకలేను
నీ కృప లేనిదే నే బ్రతుకులేను

1. జలరాశులన్నీ ఏకరాశిగా నిలిచిపోయేనే నీ జనుల ఎదుట
అవి భూకంపాలే అయినా పెనుతుఫానులే అయినా
నీ కృపయే శాసించునా అవి తొలగి పోవునా ॥నీ కృపా॥

2. జగదుత్పత్తికీ ముందుగానే ఏర్పరచుకొని నన్ను పిలిచితివా
నీ పిలుపే స్థిరపరచెనే నీ కృపయే బలపరిచెనే
నీ కృపయే ఈ పరిచర్యను నాకు అనుగ్రహించెనూ ॥నీ కృపా॥

## 86

॥ప॥ హల్లెలూయా ఓ ... హల్లెలూయా
హల్లెలూయ ఓ ... హల్లెలూయా
భువినేలే దివిరాజు నీవేయని
నాహృదయ రాజువు నీవేయని
సాగిలపడి నిన్ను స్తుతియించెదనూ
పరవశించి నేను పాడెద ప్రభువా ॥హల్లెలూయ॥



2. సర్వోన్నత స్థలములలో దేవునికి మహిమ
ఇష్టుల కిల నిరతము సమాదానమనుచూ
స్తుతి పాడిన భూతాళి గీతాలతో
నింగినేల ఉప్పొంగి పరవశించెనూ
వినువీధి నుండి వినబడే ఒక వార్తా ॥హల్లె॥

## 80

॥ప॥ విడువని దేవుడమ్మా ఎడబాయని వాడమ్మా
వాగ్ధానము లిచ్చి నెరవేర్చేవాడమ్మా
ఎంతటి పాపినైన క్షమియించునమ్మా
ఎంతో ప్రేమ చూపి ఆదరించునమ్మా

1. దిక్కులేని నన్ను తేరిచూచినాడు
నా ప్రక్క చేరినాడు నన్ను స్వస్థపరిచినాడు
కన్నీళ్లతోనే కాళ్ళు కడిగినాను
నా ముచ్చటైన కురులతో కాళ్ళు తుడిచినాను
పాపాలు క్షమియించే పాపులను రక్షించే ॥విడువని॥

2. మూగియున్న జనములలోనే ముందు చేరితిని
దాగి ప్రభువు వస్త్రపు చెంగు నేను తాకితిని
ఆగిపోయెనూ నా రక్త దారలూ
సాగి పోయెనూ నే ప్రభువు బాటలోనే
చీకటి నుండి వెలుగునకు పిలిచితివా నా ప్రభువా ॥విడువని॥

## 81

॥ప॥ ఎవరికోసమో ఈ ప్రాణ త్యాగము
నీ కోసమే నా కోసమే కలువరి పయనం ఈ కలువరి పయనం
కలువరి పయనం ఈ కలువరి పయనం ॥ఎవరి॥

1. ఏ పాపము ఎరుగలేదూ ఈ పాప లోకమే సిలువ వేసిందా

ఏ నేరము చేయని నీకూ అన్యాయపు తీర్పునే ఇచ్చిందా
మోయలేని మ్రానుతో మోముపైన ఉమ్ములతో
నడువలేని నడకలతో తడబడుతూ పోయావా
సోలి వాలి పోయావా ॥ఎవరి॥

2. జీవకిరీటం మాకు ఇచ్చావు ముళ్ళ కిరీటం నీకు పెట్టాము
జీవజలమును మాకు ఇచ్చావు చేదు చిరకను నీకు ఇచ్చాము
మా ప్రక్కన ఉండి మమ్ము కాపాడుచుండగా
నీ ప్రక్కలో బళ్ళెములో ఒక్కపోటు పొడిచితిమి
తండ్రీ క్షమించమని వేడుకున్నావా పరమ తండ్రీ ॥ఎవరి॥

## 82

॥ప॥ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ
హల్లెలూయ హల్లెలూయ స్తోత్రములు
ఆనందముతో పాడెదము అనుదినము స్తుతియించెదము

1. దారి తప్పినా గొర్రెల వెదుకుటకై
దిగి వచ్చితివయ్యా నా ప్రభువా యేసయ్యా
చీకటి నిండినా మా జీవితాలకు
వెలుగును యిచ్చితివీ నీ కృపతో నడిపితివి
పిలిచితివి నీ వెలుగునకు నడిపితివీ నీ మార్గమునకు ॥ఆనం॥
॥హల్లె॥

2. మరణ ఛాయలు పడివున్న మాకొరకై
నీ కరములు చాపితివీ మము లేవనెత్తితివీ
తల్లి మరిచినా తండ్రి విడచినా
విడువని మాదేవా ఎడబాయని నా ప్రభువా
కష్టాలు తీర్చితివీ కన్నీరు తుడిచితివీ
శోధనలు రాకుండా కాచితివీ మా ప్రభువా ॥ఆనం॥
॥హల్లె॥

3. మా పాపముల కొరకై నీ ప్రాణము పెట్టితివీ
నిందలు వేసితిమీ నిను సిలువకు కొట్టితిమీ



బండగా మారిన మా బ్రతుకులను మార్చుటకై
బలియై పోయావా నా ప్రభువా యేసయ్యా
కలువరి నుండి పిలిచితివీ కలుషములన్ని బాపితివీ
ప్రకటింతుమయ్యా నీవార్త ప్రతిచోటా నీ బాట ॥ఆనం॥
॥హల్లె॥

## 83

॥ప॥ ఆదరి చేరే దారే కానరాదు
సంధ్య వెలుగు కనుమరుగై పోయే
నా జీవితాన చీకటులే మూగే
హైలెస్సా హైలెస్సా హైలెస్సా ॥ఆదరి॥

1. విద్యలేని పామరులను పిలిచాడు
దివ్యమైన బోధలెన్నో చేశాడు
మానవులను పట్టే జాలరులను చేసి
ఈ భువిలో నాకు మీరే సాక్షులన్నాడు ॥హైలెస్సా॥

2. సుడిగాలు లేమో వీసేనూ
అలలేమో పైపైకి లేసేనూ
ఆశలేమో అడుగుంటి పోయేను
నా జీవితమే బేజారైపోయే ॥హైలెస్సా॥

3. వస్తానన్నాడు విభుడు మాట తప్పాడు
ఎంత గండమైన అండగా ప్రభువున్నాడు
దరిచేర్చే నాధుడు నా చెంతనుండగా
ఎందుకు నా హృదయాన ఈ తొందర ॥హైలెస్సా॥
ఆదరి చేర్చే దారే ఆ ప్రభువు పడవలో కాలు నిలిపెచూడు
నా జీవితాన వెలుగు నింపె చూడు

## 84

॥ప॥ నా ప్రియుడా యేసు నాధా నీకే స్తోత్రములు
నీవే నా ప్రాణం నీవే నా జీవం

3. చేతులను, కాళ్ళను సీలతో బిగించిరే
తలపైన ముండ్ల కిరీటము కొట్టిరే
డొక్కలోన బళ్ళెముతో టక్కున పొడిచారే
ప్రభుయేసు మనకొరకు మరణించాడే ॥నీ కోస॥

# 91

॥ప॥ సిలువే సింహాసనమై గొరియపిల్ల కొదమ సింగమై
ఆకాశ మేఘాశీనుడై పరిశుద్ధుల సైన్య సమూహమై
రానైయున్నాడు రారాజూ
నీవేమై యున్నావు ఈ రోజు

1. సిద్దెలో నూనెతో సిద్ధపడినావా బుద్ధిగల కన్యకవై నీవు నిలచేవా
అర్ధరాత్రి కేకలు, వినిలేచెదవా వరుడు ఏసుక్రీస్తును స్వాగతించగలవా
లేకుంటే నీకు తలుపులు మూయబడునూ
నీవెవరివో నేనెరుగను అంటాడు ॥సిలువే॥

2. ఐదుకుఐదు రెంటికి రెండు తలాంతులను సంపాదించేవా
యజమాని మెప్పును నీవు పొందేవా వరాలు ఎన్నో నీవు సాధించేవా
లేకుంటే చీకట్లో పడిపోతావూ
నీవు ఏడుస్తూ పండ్లు కొరుకుతుంటావు ॥సిలువే॥

3. ఆకలి, దప్పికలు నీవు తీర్చితివా పరదేశిని నీవు ఇంట చేర్చుకొంటివా
దిగంబరికి నీవు వస్త్రములు ఇచ్చితివా రోగిని ఖైదీని నీవుచూచితివా
లేకుంటే తప్పదు నీకు తీర్పూ నరకాగ్నిలో నీవు నలిగి పోతావు
॥సిలువే॥

# 92

॥ప॥ మాట్లాడే దేవుడవు నీవూ
మాట్లాడని రాయివి చెట్టువు నీవు కావూ

1. మా కుటుంబ వైద్యుడవు నీవు
మా మంచి ఔషదము నీవు



1. ఏ పాపమును నన్నేల నియ్యకా
నన్నేలే నా పరిశుద్ధ పాలకా
పరిశుద్ధతకు ఆది అంతము నీవే
పరిశుద్ధతలో పూజ్యుడవు నీవే ॥హల్లె॥

2. నను సృజియించిన నన్నేలువాడా ॥భువినేలే॥
సర్వసృష్టికి నిరతము రాజువు
వేయ్యేండ్ల పాలనలో ఓ మహరాజా
యుగయుగములకు మహరాజువు నీవే ॥హల్లె॥
॥భువినేలే॥

# 87

॥ప॥ విరిగినహృదయంతో వేడుకొనుచున్నాను
నలిగిన మనసుతో మొరపెట్టుచున్నాను
ప్రభువా నన్నూ కరుణించుమా నా ప్రార్థనా ఆలకించుమా
విరిగిన హృదయంతో వేడుకొనుచున్నాను

1. నాశనకరమైన నా తలంపులు
జిగటగల పాప ఊబిలోకి త్రోయగా
పాపాంధుడునైన సంసోనువలె నేను
నీదుకృపకై అర్థించుచున్నాను ॥ప్రభువా॥

2. ఘోర వ్యాధులూ నన్ను ఆవరించగా
బంధు మిత్రులూ బహుదూరమైపోగా
స్వస్థతకై వేడిన హిజ్కియావలె నేను
నీదు దయకై విలపించుచున్నాను ॥ప్రభువా॥

3. నీవు తప్ప నాకు దిక్కేమి లేదని
నన్ను తప్పకా దీవించవలెనని
నీ పాదము పట్టిన యాకోబు వలె నేను
నీదు జాలికై గోజాడుచున్నాను ॥ప్రభువా॥

## 88

॥ప॥ ఆదామా ఓ ఆదామా నా ప్రేమ నందనా
చక్కనీ కుమారా నీవెక్కడున్నావో
1. అయ్య నీదు ఆజ్ఞమీరి సయ్యని నారి
కొయ్యరాని పండ్లుకోసి కొన్నిభుజించి మరికొన్ని చేబూని
అయ్యరో నాకియ్యగను
రయమున దిగమింగితి దిగింబరినైతిని
దాగితి స్వరమిని దాగితి చెట్లలో దాగితి చెట్లలో దాగితి
అవ్వా ఓ అవ్వా నా ప్రేమనందనా
చక్కనీ కుమారీ నీవెక్కడున్నావో
2. దూషకారి సర్పము నను మోసగించెను
వేష, భాషలాడి రుచు లూరించెను నను లాలించెనూ
ఆశగా...నేను మోసపోయి
దోషురాలనైతి నాకు త్రోవచూపవే
బ్రోవవే నన్నిల బ్రోవవే మన్నన చేయవే మన్నన చేయవే
3. ఆజ్ఞమీరినందులకు ఆదాము అవ్వలు
ఆవలికి వెళ్ళుడి ఏదేనును విడచీ నా మహిమను విడిచీ
ఆజ్ఞా.....తిక్రమమే పాపము
అంతరించి పోదురు మరణ మవుదురు
పోదురూ మన్నైపోదురూ మట్టిలో కలుతురూ మట్టిలో కలుతురూ

## 89

॥ప॥ సంధ్యారాగము చూపట్టుచూ ఆ....
చంద్రబింబమంత అందము గలదై
సూర్యుని అంత స్వచ్ఛమునూ కళలనూ గలదై
వ్యూహిత సైన్య సమభీకర రూపిణియగు ఈమె ఎవరూ ఈమె ఎవరూ
వ్యూహితా సైన్య సమభీకర రూపిణియగు ఈమె ఎవరూ ఈమె ఎవరూ ॥2॥



1. షారోను పొలములో పుష్పము వంటిది
లోయలలో పుట్టు పద్మము వంటిది
బలురక్కసి చెట్లలోని వల్లి పద్మము వంటిది
పరిమళ, తైలపు, సువాసన గలదీ ॥వ్యూహి॥
2. స్త్రీలలో అధిక సుందరి వంటిది
బండ సందులలో ఎగురు పావురమది
మనోహరమైన ముఖము, మధురమైన స్వరమును
ముడత, మచ్చ, కళంకము లేనిది ॥వ్యూహి॥
3. క్రీస్తుని రక్తములో కడుగబడినదీ
పరిశుద్ధాలంకృతియై సిద్ధపడినదీ
వరుని పిలుపు కొరకు ఎదురు చూచుచున్నది
అదియే వధువైన క్రీస్తు సంఘము ॥వ్యూహి॥

## 90

॥ప॥ నీ కోసమే నా కోసమే
ప్రభుయేసు ముష్కరులకు అప్పగించుకొనెను
హేళన చేయుటకు, అపహసించబడుటకు
మనకొరకు రిక్తుడాయెనే ॥నీ కోస॥
1. అరచేతులతో ప్రభుని కొట్టిరే
పిడికిళ్ళు బిగించి గుద్దిరే
బొండకు బిగియించి కొరడాతో కొట్టిరే
సొమ్మసిల్లి సోలిపోయినాడూ ॥నీ కోస॥
2. భారమైన సిలువను భుజము మీద మోపిరి
సిలువ మోయలేక ప్రభువు తల్లడిల్లెనే
కురేనీయుడు, సీమోను, సిలువను మోసాడు
నీవు ప్రభుని కొరకు ఏమి చేతువూ ॥నీ కోస॥

## 98

॥ప॥ జీవిత యాత్రలో నా జీవన యాత్రలో
నేవెళ్ళే త్రోవలో నాకంటే ముందుగా
నా తోడుగా నా నీడగా
నను నడిపించెను నజరేయుడు గలలీయుడూ ॥జీవిత॥

1. నా మార్గమందు మధ్యలో గాలి తుఫాను
సుడిగాలిలో చిక్కుకున్న నా నావను
అలలపై నడిచినాడూ గాలి తుఫానునే అణచినాడూ
చుక్కాని తానై దరిచేర్చినాడు నా నావను ॥జీవిత॥

2. గొర్రెవలె దారి తప్పీ తిరుగుచుండగా
వెదకి వెదకి వెంబడించీ నను పట్టుకొని
నాకై రక్తమిచ్చీ నాకై ప్రాణమిచ్చీ
నా త్రోవకు వెలుగు చూపి నడిపించినాడు నా యింటికి ॥జీవిత॥

## 99

॥ప॥ ప్రభుయేసుని శిష్యులు ప్రకటింప సువార్తను
ఆత్మలను రక్షించుటకై ప్రాణాల నర్పించిరీ
హతసాక్షులే అయిరి ॥ప్రభు॥

1. యేసే మెస్సీయ్యని యెరిగినట్టి అంద్రెయ
ఒక్కొక్క ఆత్మను చక్కగా రక్షించుచూ
శక్తికొలది సేవచేసి శిలువలో మరణించెనూ
వ్యక్తి గతాపరచర్యలో ఉత్తముడై నిలచెను ॥ప్రభు॥

2. మోషే అను ప్రవక్తలు ముందుగా ప్రవచించినా
ఘనుడేసే అని ఎరిగిన ఘనాపాటి తీతు
కట్టబడి సిలువకు కొట్టబడే రాళ్ళతో
చంపుచున్న వారిని క్షమించమనుచు వేడెను ॥ప్రభు॥



అన్నీ సహియించి సీయోనులోన
మాతో ఉండే దేవుడవు నీవూ
యేసయ్యా యేసయ్యా ॥మాట్లా॥

2. నన్నూ పెంచావు నీవు నన్నూ పోషించావు నీవూ
నా వ్యాధి బలహీన సమయాలలోన
మాతో ఉండే దేవుడవు నీవూ
యేసయ్యా యేసయ్యా ॥మాట్లా॥

3. మా కోసం వచ్చావు నీవూ కన్నీరు తుడిచావు నీవూ
అన్నీ సహియించి సీయోను లోన
మాతో ఉండే దేవుడవు నీవూ
యేసయ్యా యేసయ్యా ॥మాట్లా॥

## 93

॥ప॥ యాత్రికుడా నీ పయనం ఎందాకా
ఒక్కసారి ఇటుచూడూ ఏమౌనో నీ బ్రతుకు
యేసయ్యా లేకుంటే సాగదురా నీ పయనం

1. గడ్డి పువ్వు వంటిది మానవా నీ బ్రతుకు
ఎపుడు రాలిపోదువో ఎపుడు కూలిపోదువో
నీటి మీద తేలిన బుడగవంటి నీ బ్రతుకు
ఎపుడు పగిలిపోవునో తెలియదురా నీకు ॥యాత్రి॥

2. త్రాసు మీద ధూళిలా, ఎగిరిపోవు జీవితం
కలలు కన్న నీ బ్రతుకు కలసిపోవు నేలలో
ఆవిరంటి నీ బ్రతుకు ఎపుడు ఆరిపోవునో
ఆరిపోక ముందే నీవు అర్పించు నీ హృదయం ॥యాత్రి॥

## 94

॥ప॥ ఇరువది నలుగురు పెద్దలతో పరిశుద్ధ దూతల సమూహముతో
నాలుగు జీవుల గానముతో స్తుతియింపబడుచున్న నా దేవా ॥ఇరు॥

1. భూమ్యా కాశములన్నియును
పర్వత సముద్ర జలచరముల్
ఆకాశ పక్షులు అనుదినము
గానము చేయుచు స్తుతియింపన్ ॥ఇరు॥
2. కరుణా రసమయ హృదయుడవు
పరిశుద్ధ దేవ తనయుడవు
మనుజుల రక్షణ కారకుడా
మహిమ కలిగినా మా ప్రభువా ॥ఇరు॥
3. గుప్పిలి విప్పి కోరికను
గొప్పగా దీవెన లిచ్చెదవు
గొర్రెల కాపరి దావీదు
అయ్యెను ఎంతో మహరాజు ॥ఇరు॥

## 95

॥ప॥ ఆలకించు నా ప్రార్ధనా ఆదుకోవా నా ప్రభువా
అంధకారమే ఆవరించెనూ వెలుగుచూపవా నా ప్రభువా
వెలుగు చూపవా నా ప్రభువా ॥ఆల॥
1. నీ కోసం రేయి పగలు నీ సేవలు చేసితిని
అడుగడుగునా కష్టాలైన అపనిందలపాలైన
కారుతున్న కన్నీటికి అంతేలేదా
ఆరిపోయే జ్యోతిని వెలిగించరావా
విరిగి నలిగి పోయాను నిన్ను ఆశ్రయించాను ॥ఆల॥
2. ఏ పాపం చేసితినో ఏ నేరం చేసితినో
నీకే విరోధినై నిష్ఠ దరిద్రుడు నైతిని
విరిసి విరియని ఈ పువ్వే రాలిపోవుచున్నదీ
తెలిసి తెలియని ఈ నవ్వే మూగబోవుచున్నదీ
చివరి గడియలో ఉన్నాను చిగురింప చేయుమయ్యా॥ఆల॥



## 96

॥ప॥ అడుగడుగున రక్తబిందువులే అణువణువున కొరడ దెబ్బలే
నా యేసుకు ముళ్ళకిరీటం భుజములపై సిలువ భారం
భుజములపై సిలువ భారం
1. సిలువ మోయుచూ వీధుల వెంటా రక్తధారలే నిన్ను తడిపెను
నా ప్రజలారా ఏడవకండీమీ కోసమూ ప్రార్ధించండీ ॥అదు॥
2. కలువరిలోనా నీ రూపమే నలిగిపోయెనూ నా యేసయ్యా
చివరి రక్తబిందువు లేకుండా నా కోసమే కార్చినావు ॥అదు॥
3. మరణము గెలిచీ తిరిగి లేచినా మృత్యుంజయుడా నీకే స్తోత్రం
మహిమ స్వరూపా నా యేసయ్యా మహిమగా నన్నూ మార్చినావా ॥అదు॥

## 97

॥ప॥ రాకడొస్తుందిరా రైలు బండిలాగా
కూత వేస్తోందిరా కడబూర ధ్వనిలాగా
ఇది క్రీస్తు యేసుని రెండవరాకడ
అది పరిశుద్ధులకు పండుగ లాంటిదిరా ॥రాకడొ॥
1. రాకడకెన్నో గురుతులు జరిగేనూ
అవి గుండెలు పగిలే భూకంపాలు
రాజ్యము మీదకు రాజ్యము లేచును
జనము మీదకు జనమే లేచును
కరువులు, తెగుళ్ళు వస్తాయి ఎన్నో వింతలు పుడతాయి॥రాకడొ॥
2. పాపపు బ్రతుకు మానుము సోదరా
పాత జీవితం పాతిపెట్టుమురా
పాపాలన్నీ ఒప్పుకొనుమురా
ప్రభువు చెంతకు చేరుమురా
పరిశుద్ధునిగా జీవించు పరలోకాన్నే ఆశించు ॥రాకడొ॥

2. యుగ సమాప్తికి సూచనలు జరుగుచుండ
క్రీస్తు ఆగమన తరుణము ఆసన్నమాయె
సిద్ధపడి ఎదుర్కొనుమా వధువు సంఘమా
మధ్యాకాశములో వరుడేసుని చేరుమా ॥ఆకా॥

## 103

॥ప॥ ఆరని ప్రేమ ఇది ఆర్పజాలని జ్వాల ఇది
అతి శ్రేష్టమైనది అంతమే లేనిది అవధులే లేనిది
అక్షయమైన ప్రేమ ఇది కలువరి ప్రేమ ఇది
క్రీస్తు కలువరి ప్రేమ ఇది ॥ఆరని॥

1. సింహాసనము నుండి సిలువకు దిగి వచ్చినది
బలమైనది మరణము కన్నా మృతిని గెలిచి లేచినది
ఇది సజీవమైనది ఇదే నిత్యమైనది ఇదే సత్యమైనది
క్రీస్తు యేసు ప్రేమ ఇది
కలువరి ప్రేమ ఇది క్రీస్తు కలువరి ప్రేమ ఇది ॥ఆరని॥

2. నా స్థానమందు నిలచి నా శిక్షనే భరియించి
క్రయధనమును చెల్లించి గొప్ప రక్షణ ఇచ్చినది
నాకు విలువనిచ్చినది నన్ను వెలిగించినది
ఆ ఉన్నత రాజ్యమందు నాకు స్థానమిచ్చినది
ఉన్నత ప్రేమ ఇది అత్యున్నత ప్రేమ ఇది ॥ఆరని॥

## 104

॥ప॥ ఉదయించెను నా హృదయాన నేడే
నా యేసు లోని జీవపు వెలుగు
ఆ వెలుగే నా ఆత్మ దీపమై
నడిపించును నా ప్రభు సన్నిధికి ॥ఉద॥

1. లోకమునకు వెలుగు ప్రకాశించుచున్నది
పాపమనే చీకటి గ్రహింపకున్నది



3. ఆస్తిపాస్తులు అన్ని వదిలీ క్రీస్తు కొరకు సాగినా
కత్తివేటు కొరిగినా మత్తయి మహనీయుడూ ॥ప్రభు॥

4. ధర్మశాస్త్ర మెరిగిన నిర్మలమగు చరితుడు
కర్మభూమి ఉండగానే క్రీస్తును ప్రకటించిన
కూరిమిగల ధీరుడు భారి భరిత సేవకుడు
చర్మవలిచి చంపబడిన నతనియేలు ధన్యుడు ॥ప్రభు॥

5. దైవసుతుడు యేసని ధైర్యముగా పలికెను
చెరసాలలో క్రీస్తుకై ఘోర శ్రమలు పొందెను
వేలకొలది ఆత్మలను వెలిగించిన పేతురు
తలక్రిందులుగా శిలువను తనువూ చాలించెనూ ॥ప్రభు॥

6. ఋషివలె జీవించిన కృషీవలుడు యాకోబు
బేషజాన్ని ఎన్నడూ లేషమైన చూపడూ
తీవ్రవాదము వీడి తిన్నగా ప్రభువెంట నడిచి
హతసాక్షిగా ఆత్మన అప్పగించె తండ్రికీ ॥ప్రభు॥

7. ఇద్దరు యూదాలలో తద్దయి బహుశ్రేష్టుడు
బళ్ళెంపు పోటుకూ బలియైన ధీనుడు
కనానీయుడు సీయోను కోరడు ఘనతనెన్నడూ
పోరుబాట నొదలి క్రీస్తు ప్రేమ బాట నడిచెను
విగ్రహారాధకులకు విత్తుచుండ వాక్యంబు
రంపాలతో కోసిరి రాక్షసముగా చంపిరీ ॥ప్రభు॥

8. జబద్దై సుతుడు యాకోబు జయశాలి సేవలో
ప్రధమమున చంపబడినా ప్రభుని శిష్యుడీతడు ॥ప్రభు॥

9. భౌవ్య భరితుడైన తోమా భారతదేశంబున
దివ్యమైన సేవచేసి దేవుడెవరో చాటుతూ
ఎందరో హిందువులను యేసుకడకు నడుపగా
కసితో చంపివేసిరి కఠినాత్ములు కొందరు ॥ప్రభు॥

10. దమస్కు మార్గంబున దర్శనాన్ని పొందెను
సువార్తను చాటి పలు సంఘాలను కట్టెను
క్రూర నీరోపాలనలో ఘోరశ్రమలు పొందెను
తలను నరికి చంపబడెను పౌలు మహనీయుడు ॥ప్రభు॥

11. శిలువలో వ్రేలాడు యేసు చెంతనున్న దాసుడు
యేసు రొమ్ము నానుకొనిన యోహాను శ్రేష్టుడు
పత్మాసు ద్వీపంబున పొందె పరమ దర్శనం
సదా యేసుకై బతికి సహజ మరణమొందెను ॥ప్రభు॥

# 100

॥ప॥ యెహోవా మందిరమునకు వెళ్ళుదమని
జనులు పలుకగా నేను సంతోషించితినీ
నీ ఆవరణము చూడవలెనని
ఆశ పడుచున్నది నా ప్రాణమెంతో తృష్ణకొనుచున్నది ॥యెహో॥

1. హన్నా వెళ్ళెను షీలోహు మందిరమునకు
వేడుకొనెను తనయుని కొరకు
హృదయ వేదన విన్న దేవుడు
హన్నాకు ఇచ్చెను సమూయేలునూ ॥యెహో॥

2. శృంగారమను దేవాలయమున
పేతురు, యోహానులు అవిటి వానితో
మము చూడమని కలిగినది ఇచ్చిరి
నడిచెనతడు యేసుని నామములో ॥యెహో॥

3. నీ దేహమే ఒక దేవాలయము
దేవాలయము దేవుని కొరకే
ఆత్మీయ మందిరము నీ హృదయమేగా
నీ ఆలయము దేవునికీయుము ॥యెహో॥



# 101

॥ప॥ అదిగదిగో పరలోకమునుండి దిగివచ్చే వధువు సంఘము
వరుని వలె పరిపూర్ణ సౌందర్యమును ధరించుకున్నది ॥అది॥

1. అల్ఫా ఒమేగయైన నా ప్రాణ ప్రియునికి
నిలువెల్ల నివేదించి మైమరతునే
నా యేసు రాజుతో లయము కాని రాజ్యములో
ప్రవేశింతునే పరిపూర్ణమైన పరిశుద్ధులతో ॥అది॥

2. కళ్యాణ రాగాలు ఆత్మీయ క్షేమాలు
తల పోయు చూనే పరవశింతునే
రాజాది రాజుతో స్వప్నాల సౌధముతో
విహరింతునే నిర్మలమైన వస్త్రధారినై ॥అది॥

3. జయించినవాడై సర్వాధికారియై
సింహాసనాసీనుడై నను చేర్చుకొనును
సీయోను రాజుతో రాత్రి లేని రాజ్యములో
ఆరాదింతునే వేవేల దూతల పరివారముతో ॥అది॥

# 102

॥ప॥ ఆకాశము భూమియు గతించిపోయినా
నా తండ్రి వాక్కులు నిత్యము నిలుచును
ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు
పరమున దూతలు దరణిలో మనుష్యులు
ఎవ్వరు దాన్ని ఎరుగనే ఎరుగరు ॥ఆకా॥

1. నోవహు దినములలో జరిగిన ఆ ప్రళయము
జనులు తినుచు త్రాగుచూ సుఖించుచుండగా
పాపము విస్తరించి ప్రబలిన ఆ సమయములో
జల ప్రళయంలో నశించిపోయిరి ॥ఆకా॥

1. భరియింప లేనయ్యా ఈ బాధలన్నిటిని
అనుక్షణము నన్ను వేదించుచున్నవి
ఎన్నాళ్ళు యేసయ్య ఈ వేదన
ఎనలేని నీ ప్రేమతో నను ఆదరించుమా ॥చిగు॥
2. నిరుపేదనైన నాకు నీడవై నిలిచావు
ఒంటరైన నా బ్రతుకులో జంటగా నిలిచావు
యజ్ఞమైన నీ ప్రేమలో లగ్నమై పోయాను
మనసులోన కలువరి ప్రేమతో మరువలేకపోతున్నాను॥చిగు॥

## 110

॥ప॥ గాలి సముద్రపు అలలకు నేను
కొట్టబడి నెట్టబడి ఉండినప్పుడు
ఆదరించెను నీ వాక్యము
లేవనెత్తెను నీ హస్తము ॥గాలి॥
1. శ్రమలలో నాకు తోడుంటివి
మొరపెట్టగా నా మొరవింటివి
ఆదుకొంటివి నన్ను ఆదుకొంటివి
నీ కృపలో నన్ను నిలిపితివి ॥గాలి॥
2. వ్యాదులలో నీకు మొరపెట్టగా
బాధలలో నిన్ను ఆశ్రయించగా
చూపితివి నీ మహిమన్
కొనియాడెదను ప్రభు యేసుని ॥గాలి॥

## 111

॥ప॥ తల్లికున్నాదా తండ్రికున్నదా
నీ ప్రేమ జాలి యేసయ్య
అన్నదమ్ములకైనా కన్న బిడ్డలకైనా



ఆ పాపపు చీకటిని తొలగించుకో
దీపముండగానే నీ ఇల్లు చక్కపరచుకో ॥ఉద॥
2. నీ సత్యము ననుసరించి నడుచుకొనుచున్నాను
నీ కృప నా కనులెదుట ఉంచుకొని యున్నాను
నీ కృపా సత్యములే నన్ను కాపాడును
నా జీవిత దీపమును వెలిగించువాడవు ॥ఉద॥

## 105

॥ప॥ ఏ వరమో ఈ రాగము నా యేసయ్య
చాటెదను జీవితాంతము
ఇహ పరమో ఈ గానము ఓ యేసయ్య
పాడుకొందును నిరతము
కష్టాలలో – నష్టాలలో
వ్యాధులలో – బాధలలో
నిందలలో – నిట్టూర్పులో
శోధనలో వేదనలో
నా ప్రాణమైనావు నీవు
ప్రాణమా నా ప్రాణమా ॥2॥
1. నేనంటే నీకెందుకో ఈ ప్రేమ
నన్ను మరచి పోవెందుకో
కన్నవారు లేకున్న అమ్మ నాన్న వైనావు
ఎవరు మాకు లేకున్న బంధమై నిలిచావు
ఎందుకింత ధ్యాస నాపై యేసయ్య ॥2॥
ఇహ పరమో ఈ గానము ఓ యేసయ్య
పాడుకొందును నిరతము ॥నేనం॥
2. నీతోనే లేకున్న నాతోనే ఉంటావు
నిన్ను పిలువకున్నా పలుకుతునే ఉంటావు

ఎందుకింత ఆశ నాపై యేసయ్య ॥2॥
ఏ వరమో ఈ రాగము ఓ యేసయ్య
చాటెదను జీవితాంతము ॥నేనం॥

## 106

॥ప॥ ఎన్నుకున్నావు నీకై నన్నెన్నుకున్నావు
లోకము నుండి ప్రత్యేకపరచి
నీ సంకల్పం నెరవేర్చుటకై
కోరుకున్నావు నన్ను ఏర్పరచుకున్నావు ॥ఎన్ను॥

1. నీ ఎన్నికలో ఉన్న యాకోబు
ఇశ్రాయేలుగా మారు వరకు
విడువలేదు నీవెన్నడు
నూతన పరచి నడిపించినావు
విడువకయ్య ఎడబాయకయ్యా
నీ రూపానికి నను మార్చువరకు ॥ఎన్ను॥

2. నీవు కోరిన దావీదు రాజు
దారి తప్పిన తరుణమునందు
నాతాను తోనే గద్దింపచేసి
నీతిమార్గములో నిలిపినావు
విడవకయ్యా ఎడబాయకయ్యా
నీ రూపానికి నను మార్చువరకు ॥ఎన్ను॥

## 107

॥ప॥ ఒక క్షణమైన నీవు మరచిన నే
బ్రతుకగలనా యేసయ్య
కునికిన నిద్రించిన నా స్థితి ఏమోనో మెస్సయ్యా ॥2॥

1. ఒంటరైన వేళలో జంటగ నేనుందునని
అండలేని వేళలో కొండగా నిలుతునని



అభయము నిచ్చినా నా యేసయ్య
అండగ నిలిచినా నా యేసయ్య
యేసయ్య యేసయ్య నా యేసయ్య ॥ఒక॥

2. నిదురించు వేళలో నీ దూతల నుంతునని
నే నడుచు త్రోవలో నాతోడుగ నుందునని
అభయము నిచ్చినా నా యేసయ్య
అండగ నిలిచినా నా యేసయ్య
యేసయ్య యేసయ్య నా యేసయ్య ॥ఒక॥

## 108

॥ప॥ కోయిలమ్మ పాటలా నేను పాడలేనులే
ఆశల సంగీతిలో పలికెను ఈ స్వరములే
సిరులుఎంత వలచిన నీకు సాటిరావులే
యేసు నీదు సేవలో ఈ హృదయం నీదిలే
హల్లెలూయ ప్రభు హల్లెలూయ ॥కోయి॥

1. దివిలో భువిలో నీవే నా శరణమై
నీదు నామమే నా హృదయంలో దీపమై
మరులోకపు మనుగడయే మనసు ధ్యేయమై ॥2॥
పరముచేరగా ప్రభు కనికరించవా ॥2॥ ॥కోయి॥

2. హృదిలో మదిలో నీవే నా నిలయమై
నీదు వాక్యమే నా హృదయంలో లిఖితమై
నా హృదయపు గగనంలో ప్రేమజ్యోతివై ॥2॥
ప్రేమచూపగా ప్రభుకనికరించవా ॥కోయి॥

## 109

॥ప॥ చిగురించె ఆశలు నాలో చితిమంటలు చెలరేగే
నిను వీడిన నా బ్రతుకులో కన్నీరే మిగిలాయి
ఎన్నాళ్ళు ఏసయ్య ఈ జీవితం
వేచియున్నానయ్యా నీ రాక కోసమే ॥చిగు॥

2. నా అడుగులు తడబడగా ఆదారం అయితివి
నా పలుకులలోన నీ ప్రేమను నింపితివి
నా కన్నులందు నీ వెలుగును నింపితివి
మార్గము నీవై నా గమ్యమైతివి ॥నా॥

## 116

॥ప॥ నా ప్రాణ ప్రియుడా నా యేసయ్య
నను గన్న తండ్రీ నా యేసయ్య
పూజింతును ఓ పూజార్హుడా
భజియింతును ఓ భవదీయుడా
నీవు గాక ఎవ్వరు నాకు లేరయ్యా
నీవే నీవే నా ప్రాణము నీవే నీవే నా సర్వము ॥నా॥

1. ఒంటరినై తోడు లేక దూరమైతిని
ఓదార్చేవారు లేక భారమైతిని
తండ్రీ....నీ తోడులేక మోడునైతిని
తండ్రీ ..... తండ్రీ......తండ్రీ...
నీ తోడు లేక మోడు నైతిని
నీ తోడు దొరికాక చిగురించితిని ॥నీవు॥

2. శత్రువుల చేతులలో చిక్కుకుంటిని
సూటిపోటి మాటలకు నలిగిపోతిని
తండ్రీ నీ వైపు నేను చూచిన క్షణమే
తండ్రీ..... తండ్రీ....నీ వైపు నేను చూచిన క్షణమే
కష్టమంతయు తీరిపోయెను బాదలన్నియు తొలగిపోయెను ॥నీవు॥

2. క్షణమైనా నీ నామం మరువకుంటిని
మరణమైన మధురముగా ఎంచుకొంటిని
తండ్రీ....నీవున్నావని బ్రతుకుచుంటిని
తండ్రీ.....తండ్రీ....తండ్రీ....నీవున్నావని బ్రతుకుచుంటిని
నాకొరకు నీవు నీ కొరకు నేను ॥నీవు॥



నీ ప్రేమ లేదు యేసయ్య
యేసయ్య యేసయ్య మా మంచి యేసయ్య ॥తల్లి॥

1. ఏ యోగ్యత లేదనుచూ నాదు వారే
ఇంటి నుండి వెలివేసితిరి ఒకనాడయ్యా
రోగముతో రోదిస్తూ వేదన పడుచున్ననూ
అవహేళన చేసితిరి బంధువులయ్యా
నేను ప్రేమించకయే నన్ను ప్రేమించితివి
నా పరమవైద్యుడ నీవయ్యా ॥యేసయ్య॥

2. ఏ మంచి లేని నన్ను మంచిగ ప్రేమించి
నీ ఇంటికి చేర్చితివి ఈనాడయ్యా
జ్ఞానము ఐశ్వర్యమును ఇచ్చితివయ్యా
మనిషిగా నిలిపితివి మనుగడనిచ్చి
నేను ప్రేమింపకయే నన్ను ప్రేమించితివి
నా మంచి కాపరి నీవయ్యా ॥యేసయ్య॥

## 112

॥ప॥ నాపేరే పావురం నా మనసే మందిరం
నా యేసు నివసించే సన్నిధిని
నా ప్రభువు పవళించే పానుపును ॥నాపేరే

1. బండ సందులలో ఎగురు పావురమును
పేటబీటల నాశ్రయించు పావురమును
నీ స్వరము బహు మధురం
నీ ముఖము మనోహరము ॥నాపేరే॥

2. నా ప్రియుడు ధవళ రత్న వర్ణుడు
పదివేల మందిలో అతి సుందరుడు
పరిశుద్ధుడు నా క్రీస్తుడు
ఆయనే నా ప్రియ ప్రభువు ॥నాపేరే॥

3. పరిశుద్ధుడు పరమాత్ముడు నా దేవుడు
నా దీన స్తుతులకు యోగ్యుడు
పరిశుద్ధతతో నేను జీవించెదను
నా ఆత్మతో ప్రభుని ఆరాధింతును ॥నాపేరే॥

## 113

॥ప॥ నా ప్రాణానికి ప్రాణం నీవేనయ్యా
స్నేహానికి నిజ స్నేహం నీవేనయ్యా
నిజ స్నేహానికి నిర్వచనం నీవేనయ్యా ॥నా ప్రాణా॥

1. ప్రాణ స్నేహితులమని బంధువులు స్నేహితులు
కన్నీటి సమయంలో ఒంటరిని చేశారు
ఆస్థులున్న వేళలో అక్కున చేరారు
ఆపద సమయాలలో అంతులేక పోయారు
జంటగ నిలిచితివే నా ప్రాణమా
కన్నీరు తుడిచితివే నా స్నేహమా ॥నా ప్రాణా॥

2. నీవే నా ప్రాణమని కడవరకు విడువనని
బాసలన్ని మరచి అనాదిగ ననుచేశారు
నేనున్నానంటూ నా చెంతన చేరావు
ఎవరు విడిచినా నను విడువనన్నావు
జంటగ నిలచితివే నా ప్రాణమా కన్నీరు తుడిచితివి నాస్నేహమా ॥నా ప్రాణా॥

## 114

॥ప॥ నేనంటే నీకెందుకో ఈ ప్రేమ
నన్ను వీడి పోవెందుకో
నా ఊసే నీకెందుకో ఓ యేసయ్యా
నన్ను వీడిపోవెందుకో
కష్టాలలో – నష్టాలలో



వ్యాధులలో బాధలలో
కన్నీళ్ళలో కడగండ్లలో
శోధనలో వేదనలో
నా ప్రాణమైనావు నీవు ప్రాణమా నా ప్రాణమా ॥2॥ ॥నేనంటే॥

1. నిన్ను మరచి పోయినా నన్ను మరచి పోలేవు
నిన్ను వీడి వెళ్ళినా నన్ను వీడి పోలేవు
ఎందుకింత ప్రేమ నాపై యేసయ్య
ఏ ఋణమో ఈ బంధమో నా ప్రేమ మూర్తి
తాళలేను నీ ప్రేమను
నా ప్రాణమైనావు నీవు ప్రాణమా నా ప్రాణమా ॥నేనంటే॥

2. ప్రార్థించక పోయినా పలకరిస్తూ ఉంటావు
మాట వినక పోయినా కలవరిస్తూ ఉంటావు
ఎందుకింత జాలి నాపై యేసయ్య
ఏ ఫలమో ఈ బంధమూ నా ప్రేమమూర్తి
తాళలేను నీ ప్రేమను
నా ప్రాణమైనావు నీవు నా ప్రాణమా నా ప్రాణమా ॥నేనంటే॥

## 115

॥ప॥ నా ప్రియ యేసువా నా స్నేహ బంధమా
నీ రక్తదానముచే ప్రేమబందువైనావు
నీ ప్రేమ నీడలోన విశ్రమించెదనుక్షణం
నీ ప్రేమను తలపోస్తూ జీవించెద కలకాలం ॥నా॥

1. నా తల్లి గర్భమున నేను రూపు దిద్దక మునుపు
నేను కడగబడి వస్త్రముతో చుట్టక మునుపే
నీ స్నేహ హస్తము చాపి నన్ను చేయిపట్టితివి
ఎంతో ప్రేమతో నన్ను ఎన్నుకుంటివి ॥నా॥

ఇది యాత్రా కానాను యాత్రా
సీయోను యాత్ర యెరుషలేము యాత్ర ॥యాత్రికు॥

1 ఈ యాత్రలో ఆటుపోటులు ఎదురైననూ ఆగిపోను నేను
నా విశ్వాసమును కాపాడుకొనుచు ఇలలో సాగెదనూ
విశ్వాస ప్రేమ నిరీక్షణ నడుపును సీయోనుకు ॥యాత్రికు॥

2. శత్రుసమూహము వెంటాడిననూ భయపడనూ
ఓడించును ప్రభువే ఎర్ర సముద్రము ఎదురైననూ
యేసే నడిపించునూ పాయలుగ చేయును
జయమిచ్చును నడిపించును చేర్చును కానానుకు ॥యాత్రికు॥

# 122

॥ప॥ శ్రమలు కావివి మహిమ కిరణాలు మత్తులో మేలు కొలుపులు
చక్కగ నిలచి ప్రభువుతో జీవించి సేవ చేయుటకు ఈవులు॥శ్రమలు॥

1. శ్రమలైనా బాధలైనా హింసలైనా వస్త్రహీనతైనా
కరువైనా కష్టమైనా దూషణలైనా ఉపద్రవమైనా
యేసు ప్రేమనుండి వేరు చేయలేవు
యేసు ప్రేమ నుండి మము వేరు చేయలేవు ॥శ్రమ॥

2. మరణమైనా జీవమైనా దూతలైనా అధికారులైనా
ఎత్తైనా లోతైనా ఉన్నవియైనా రాబోవునవైనా
యేసు ప్రేమనుండి వేరు చేయలేవు
యేసు ప్రేమ నుండి మము వేరు చేయలేవు ॥శ్రమ॥

# 123

॥ప॥ స్తుతి ఘనతా మహిమ నీకే యేసయ్యా
రాజులకే రారాజువు నీవే యేసయ్య
సకల జనుల స్తోత్రాలు నీకే యేసయ్యా
ప్రభువులకే ప్రభుడవు నీవే యేసయ్య



# 117

॥ప॥ నీ కృపలో నన్ను బలపరచినా
నా ప్రభువా నిన్నే ఘనపరతును
సర్వకాలము స్తుతియింతును
దివా రాత్రులు ధ్యానింతునూ నిను ॥నీకృప॥

1. నీమాట జవదాటి పాపినై
తీరమెరుగక తిరుగువేళ
పరమును వీడి నా దరి చేరి
ప్రాణము నాకై దానము చేసి
పాపము బాపితివి నా శాపము తీర్చితివి ॥నీకృప॥

2. సహనములో నేను కనిపెట్టగను
నా మొర ఆలించి నను రక్షించి
జిగటగల దొంగ ఊబినుండి
నాశన కరమగు గుంటలోనుండి
పైకి లేపితివి నను బండపై నిలిపితివి ॥నీకృప॥

# 118

॥ప॥ నీ పాదం చెంత నన్ను ఒదిగిపోని
నీ సేవలో నన్ను కరిగిపోనీ
నిన్ను చూడాలని యేసయ్య
నీ సేవ చేయాలని ఆశయ్య
నా యవ్వన మంతా యేసయ్య
నీలో ఫలియించాలని ఆశయ్య
నా హృదయమా నా యేసయ్య
ఈ ఊపిరి నీవేనయ్యా ॥నిన్ను॥

1. చూడలేని మహిమ రూపమా

నిన్ను చూడాలి మది నిండాలి మాట్లాడాలి
శుభవార్త చాటిన సుందర పాదమా
నిను తాకాలి ముద్దాడాలి మురిసి పోవాలి ॥నీపాదం॥

2. చేరలేని మధుర స్వప్నమా
నిను చేరాలి చిగురించాలి నీ చెంత ఉండాలి
మేరలేని దవళ తేజమా
నువ్వు కావాలి కలిసుండాలి నీ కరుణచూడాలి ॥నీపాదం॥

## 119

॥ప॥ పరమకుమ్మరి నా యేసయ్యా నీదు పాత్రను నేనయ్యా
మట్టితో మహిమగా మార్చినావు నా దేవా ॥2॥ ॥పరమా॥

1. సిలువలో నీవే మరణించి
ప్రేమతో నన్ను కరుణించి
చేశావు దేవా నీ సొత్తుగా
మనసులో మలినం తొలగించి
మంచిని మదిలో స్థాపించి
మలిచావు నన్నే నీ రాణిగా
శిలను నేను నా యేసయ్యా
పరమ శిల్పకారివి నీవయ్యా
నీ చేతితో నన్ను చెక్కావులే
నీ రూపమే నాలో మలిచావులే
నీ కోసమే – నన్ను చేశావులే ॥పరమ॥

2. పాప క్షమాపణనే ఇచ్చి
రక్షణ నీవే కలిగించి
పాపికి విడుదల నిచ్చావుగా
నీతికి నెలవుగా నను చేసి



నీతి రాజ్యమే నాకిచ్చి
పరమ హక్కులు నాకియ్యగా
నీలో నేను నివసింతునయ్యా
నీకై నేను జీవింతునయ్యా
నీ ప్రేమతో నన్ను నిలిపావులే
నీ నీడలో నన్ను దాచావులే
నీ సేవలో నేను సాగేనులే ॥పరమ॥

## 120

॥ప॥ మనసులో మకరందానివే
మరుమల్లెల విరజాజుల పరిమళానివే
మనసంతా నీవే నా జీవమా
నా బ్రతుకంతా నీకే నా జీవమా ॥మన॥

1. మోడుబారి పోయిన నా బ్రతుకులో
జుంటి తేనె కన్న తీయనైన
నీ మాటను ఇచ్చి నన్ను మనిషిగ చేసి
మనసంతా నిండి నావమా
నా బ్రతుకంతా నీకేనయా ॥మన॥

2. తోడు లేని నా ఒంటరి పయనంలో
కంటి పాప కన్న తీయనైన
నీ స్నేహం పంచి నన్ను బ్రతికించి
బ్రతుకంతా మార్చినావయ్యా
ఈ బ్రతుకంతా నీకేనయ్యా ॥మన॥

## 121

॥ప॥ యాత్రికులం పరదేశులం
మా ఊరు పరలోకము ॥2॥

## 128

॥ప॥ విశ్వాస వీరుడా పరలోక పౌరుడ
విశ్వాస యాత్రలో బలమైన ధీరుడా
విశ్వాస యాత్రలో జయమొందు శూరుడా ॥విశ్వా॥

1. వేటగాని ఉరిలాంటి లోకంలో సోదరా
వేటగాడినే వెంటాడిన
యోబులాగ సాగుమురా యుద్ధము కొనసాగించుమురా ॥విశ్వా॥

2. లేని వాటిని ఉన్న వాటిగా చూపే లోకం సోదరా
ఉన్నవాటిని విడిచిపెట్టిన మోషే లాగా సాగుమురా
నిందలను బరియించుమురా ॥విశ్వా॥

3. పరిపూర్ణమైన అర్పణగా పరిగెడుమా సోదరా
విశ్వాసపు కర్త పరమపవిత్ర యేసు వైపు చూడుమురా
ఆత్మ బలమును పొందుమురా ॥విశ్వా॥

## 129

॥ప॥ యేసయ్య నా యాత్రలో నాతోడు రావా
యేసయ్య నీ ప్రేమతో నన్ను నడిపించవా ॥2॥
నీవైపు చూడలేని ఈ పాప జగతి
నీ మహిమను కనలేని అందులదిగతి
ప్రభువా ప్రభువా నను చూడవా
ప్రభువా ప్రభువా మాట్లాడవా ॥ప్రభు॥

1. నా రక్త సంబంధులు ఎందరు ఉన్నా
నా స్నేహితులు బంధువులెందరు వున్నా
నీకు సాటిరాలేరు ఈ లోకంలో
నీ మహిమను చూపలేరు నా యాత్రలో ॥ప్రభు॥



నాకై సహించే నీ దేహం ఊ ఊ నాకై తపించే నీ ప్రాణం
జీవిస్తాను నీకై నేను సైనికుడల్లే
అర్పిస్తాను నీకై నేను ఆత్మనెల్ల ॥స్తుతి॥

1. నా గుండెను గుడిగా చేసి నీ సిలువను ప్రతిష్ఠ చేస్తాను
నా ఆయుష్షు నూనెగ చేసి నీ స్తుతి దీపం వెలిగిస్తాను
నీకై శ్రమలు ఎన్నైనా ఆ... ఆ... నీకై ప్రయాస ఎంతైనా
స్తుతి యిస్తాను నీ నామం మనసారా
ధ్యానిస్తాను నీ గానం దినమెల్ల ॥స్తుతి॥

2. నా అశ్రువు నదిగా చేసి
నీ పాద శుద్ధి చేస్తాను
నా గొంతుక గానం చేసి
నీ ఉత్సాహ ధ్వని చేస్తాను
నాకై చింతలు ఎన్నైనా ఆ...ఆ....
నీకై నిరీక్షణ ఎంతైనా
ఘనపరచేను నీ నామం గగనమెల్ల
ప్రకటిస్తాను నీ నామం ప్రపంచమెల్ల ॥స్తుతి॥

## 124

॥ప॥ సాగి సాగి పొమ్ము నీవు ఆగిపోక
ఏసుతోనే కడవరకు పరముదాక
ఏసయ్యతోనే కడవరకు పరముదాక
వెనుతిరిగి చూడక వెనుకంజ వేయక
విశ్వాసకర్త అయిన యేసు వైపు చూడుమా నా హృదయమా

1. ఇశ్రయేలు యాత్రలో ఎర్ర సముద్రం
ఇబ్బంది కలిగినే ఎదురు నిలువగా
ఇమ్మానుయేలు నీకు తోడుండగా
విడిపోయి త్రోవ నిచ్చే ఎంతో వింతగా ॥సాగి॥

2. పాపమందు నిలచిన పడిపోదువు
పరలోక యాత్రలో సాగకుందువు
ప్రభు యేసు సిలువ చెంత నీవు నిలచినా
నిత్య జీవ మార్గమందు సాగిపోదువు కొనసాగిపోదువు ॥సాగి॥

3. విశ్వాస పోరాటంలో విజయ జీవితం
విజయుడేసు సన్నిధిలో మనకు దొరుకును
విలువైన ఆత్మతో పరము నొందుము
వింత లోకం ఎదురాడిన పడక నిలుతువు
పడిపోక నిలుతువు ॥సాగి॥

## 125

॥ప॥ సాగింది నా జీవన నావా
పలికింది నా హృదయ వీణ
చీకటినుండి వెలుగును చూపి
నడిపించి నావా నా నావా ॥సాగి॥

1. చెదరిన వీణ రవళించావు
తియ్యని నాధం పలికించావు
పరమ తండ్రి నిను కొనియాడెదను
పరమ పుత్ర నిన్ను భజియించెదను ॥సాగి॥

2. వెలిగించావు నీ ప్రేమ దీపము
నడిపించావు నీ వెలుగులోనే
సాటిలేని దేవుడవయ్య
చాటి చెప్పెద నీ ప్రేమను ॥సాగి॥

## 126

॥ప॥ సీయోను రారాజు తన స్వాస్థ్యము కొరకై
రానైయుండగా త్వరగా రానైయుండగా



సంపూర్ణ సిద్ధి నొంద స్థిరపడెదము
సంఘ సహవాసముతో ప్రేమ సామ్రాజ్యములో

1. వివేచించుమా భ్రమపరచు ప్రతి ఆత్మను
ఏర్పరచబడినవారే త్రొట్టిల్లుచున్న కాలమిదే
వీరవిజయముతో నడిపించుచున్న
పరిశుద్ధాత్మునికి విధేయులమై నిలచియుందుము ॥సీయో॥

2. అధైర్యపడకు వదంతులెన్నో విన్ననూ
ఆత్మాభిషేకము కలిగి కృపలో నిలచిన కాలమిదే
నిత్యమహిమలో అలంకరించు
పరిశుద్ధాత్మునితో నిరంతరము ఆనందించెదము ॥సీయో॥

3. ఆశ్చర్యపడకు ఆకాశశక్తులు కదలిననూ
దైవ కుమారులందరూ ప్రత్యక్షమయ్యే కాలమిదే
ఆర్భాటముతో రారాజు యేసు
దిగివచ్చేవేళ రూపాంతరము మనము పొందెదము ॥సీయో॥

## 127

॥ప॥ లోకంలో ఉన్నవాటికంటే ఉన్నతుడవు
మనుషులలో మంచి తనము కంటే మహనీయుడవు
నువ్వేకావలయ్యా నీ ప్రేమే చాలయ్యా
నీతో ఉండాలయ్యా నీకై బ్రతకాలయ్యా
యేసయ్యా నా బలమా ॥లోక॥

1. ఆకాశంలో నీవుగాక నాకెవరున్నారయ్యా
నీవు ఉండగా లోకం నాకు ఎందుకు మెస్సయ్యా ॥యేసయ్యా॥

2. ప్రకృతిలో అందచందాల కంటే సుందరుడవు
లోకంలో ధన ధాన్యాల కంటే ధనవంతుడవు
ఈ లోకంలో నీవు గాక నాకెవరున్నారయ్యా
నీవు ఉండగా ధనదాన్యాలు ఎందుకు మెస్సయ్యా ॥యేసయ్యా॥

## 135

॥ప॥ షారోను పుష్పమా షూలమ్మితీ
షాలేము రాజుకు ప్రాణేశ్వరి
వధువు సంఘమా ప్రేమకు ప్రతిరూపమా ॥షారో॥

1. వ్యూహిత సైన్య సమభీకర రూపిణి నీవే ప్రాణేశ్వరి
ఊహాగానాలు నీ రూపమై ఉర్రూతలాడెను నీ రాజులో
ప్రేమాతిశయమా నీ రాజు మనసు సంధ్యారాగమా ॥షారో॥

2. క్షీరసహిత ద్రాక్షరస పానములు నీ ప్రభు ఆరించే పానములు
అందాల ఉద్యానవనమా సంగీత నాదాలస్వరమా
ఆత్మీయ రాగమా ఆనంద తైలమా నీ ప్రియునికి స్వాస్థ్యమా॥షారో॥

## 136

॥ప॥ నా స్వరము ప్రియునికి అతిమధురం
నాకతని మోము మనోహరము
దినదినము మనసారా స్తుతియింతును
అనుక్షణము నా ప్రభుని కీర్తింతును

1. ధవళ వర్ణపు యాజకుడు
రత్న వర్ణపు స్నేహితుడు ॥2॥
పదివేలలోన ఘనుడు
అతికాంక్ష నీయుడు ॥నా॥

2. జల్దరు ఫలముల పరిమళము
కర్పూర గంధము ఆ త్యాగం
తన ప్రాణమే నా కోసం
ఇచ్చాడు బలిదానం ॥నా॥



2. నా బలమై వున్న నా యేసు దేవా
కరుణించి నా ప్రార్థన ఆలకించవా
నా హృదయము ఎరిగినా నా యేసువా
అనుక్షణము మారు మనస్సు దయ చేయువా ॥ప్రభు॥

## 130

॥ప॥ దుప్పి నీటి వాగులకై తపియించినట్లుగా
నా ప్రాణము నీకై ఆశపడెను మిత్రమా
నా ప్రాణము నీకై ఆశపడెను యేసయ్యా
దర్శించుము దేవా నన్ను దరిచేరగ నిన్ను ॥దుప్పి॥

1. ఆరాటమాయెనే నీ సుందర మోమును చూడ
ఆకాంక్షపెరిగెనే దీనమైన హృదయంలో
స్తుతియించెద దేవా నిన్ను విడువకు దేవా నన్ను ॥దుప్పి॥

2. నిట్టూర్పుల గమనంలో నిను నమ్ముకున్నాను
శత్రువుల నిందలనెన్నో భరియించ నిలిపావు
స్తుతియింతుము దేవా నిన్ను దీవించుము దేవా నన్ను ॥దుప్పి॥

3. నా ప్రాణమె నాలో కరిగిపోవుచుండగా
నా జీవమే నాలో కృంగిపోవుచుండగా
పరుగున వచ్చితివి నీ ప్రాణము నిచ్చితివి ॥దుప్పి॥

## 131

॥ప॥ ఓ మనసా దిగులుచెందకు ప్రభుయేసుని విడిచివెళ్ళకు
శ్రమలు నిన్ను చుట్టినా బీతి చెందకూ ॥2॥

1. అవిశ్వాసివై కృంగకూ విశ్వాసిగ సాగు ముందుకు
ప్రభు చూపిన ప్రేమను నీవు మరువకు
సిలువలేని కిరీటం నీవు కోరకూ ॥ఓ మ॥

2. కుడి ఎడమల నీకు తోడుగా నడయాడే దైవముండగా
ఖడ్గమైన కరువైనా లెక్క చేయకూ

కడవరకు విశ్వాసం నీవు వీడకూ ॥ఓ మ॥

## 132

॥ప॥ నీతోడు నాకుండగా ఒంటిరిని కానెన్నడు
నా యేసయ్య ఒంటరిని కానెన్నడు

1. ఈ లోకమే నాకు ఒక విషవలయం
నా జీవితమే నీకు నిలయం
పరలోకమే నీవు వేసిన వలగ
నను చేపట్టిన నా యేసయ్య ॥నీ తో॥

2. కన్నీటి లోయలో లేయాను చూసి
కన్నీరు తుడిచిన కనికరం దేవా
నా దుక్క దినమున ఆనందమొసగిన
నన్నాదరించిన నా యేసయ్య ॥నీ తో॥

3. యేసేపునకు తోడై యున్నావు
గిద్యోనుకు నీవు తోడై యున్నావు
మోషేకు నీవు తోడై యున్నావు
నా తోడు నీవె నా యేసయ్య ॥నీ తో॥

## 133

॥ప॥ నూతన యెరూషలేము దిగివచ్చుచున్నది
పెండ్లి కుమార్తె వలె మహిమతో నిండి
స్వర్గము నందున్న దేవుని యొద్దనుండి ॥నూతన॥

1. శోభ కలిగిన ఆ దివ్య నగరము
వర్ణింపశక్యము కానిదియే
బహు సహస్రముల సూర్యునికంటే
ప్రజ్వలించుచున్నది మహిమ వలెను ॥నూతన॥

2. పరిపూర్ణమైన సౌందర్యముతో
పృధ్వికి ఆనందముగాను



భూరాజులందరు మహిమ తెచ్చెడి
మహిమగల నగరము ఇదియే ॥నూతన॥

3. ధగ ధగ మెరయు సూర్యకాంతమువలె
జ్వలించుచున్న దైవ నగరమందు
నీతి మంతులే సూర్యుని వలెను
నిత్య నిత్యముగా ప్రకాశించుచుందురు ॥నూతన॥

## 134

॥ప॥ త్రోసివేయడేసు తన చెంత చేరువారిని
ఆశ్రయమే యేసు తన శరణు కోరువారికి
ప్రేమామయుడేసు ప్రేమతో దరిచేర్చును
దయగలవాడే యేసు ఆదరించి నిన్ను బ్రోచును
ఆదరించి నన్ను బ్రోచును ॥త్రోసి॥

1. త్రోవ తప్పి తిరిగితివా దారి తొలగిపోతివా
ప్రభుని విడచి సాగితివా దూరము పరుగెడితివా
బ్రతుకు భారమైన నీ భారమంత మోయును
శాంతి లేక వగచినా ప్రశాంతత దయచేయును ॥ప్రేమా॥

2. అన్ని వున్నాయనుకొని ఏమి లేకపోయిన
నా అన్నవారంతా నన్ను విడచిపోయిన
బంధుమిత్రులంతా నన్ను ఎగతాళి చేసినా
బంధుమిత్రులంతా నన్ను ధూళిహేళి చేసిన
ప్రాణ స్నేహితుడై నిన్ను చేరదీయును ॥ప్రేమా॥

5. కొడుకులపై తండ్రి జాలిపడు విధముగా భక్తిపరుల
యెడల జాలి పడును దేవుండు – తన
భక్తిపరుల – యెడల జాలిపడును దేవుండు ఆ కారణముచే ॥దేవ॥

## 142

॥ప॥ వివాహమన్నది పవిత్రమైనది
ఘనుడైన దేవుడు ఏర్పరచినది
1. ఎముకలలో ఒక ఎముకగా – దేహములో సగ భాగముగా
నారిగా సహకారిగా – స్త్రీని నిర్మించినాడు దేవుడు ॥వివాహ॥
2. ఒంటరిగా ఉండరాదని – జంటగా ఉండ మేలని
శిరస్సుగా నిలవాలని – పురుషుని నియమించినాడు దేవుడు॥వివాహ॥
3. దేవునికి అతి ప్రియులుగా – ఫలములతో వృద్ధి పొందగా
వేరుగానున్న వారిని – ఒకటిగ ఇల చేసినాడు దేవుడు॥వివాహ॥

## 143

॥ప॥ సజీవుడేసుని రక్తములో కడుగబడిన జనమా
సమాధి గెలిచిన దేవునిచే నాటబడిన వనమా
అ.ప. యువజనమా – యేసులో బలపడుమా
జడియకుమా – యేసుకై పరుగిడుమా
1. జీవితకాలం స్వల్పం – యవ్వనమెంతో శ్రేష్టం
నీ యవనబలం యేసుకై వాడిన జీవితమే ఫలవంతం
2. ఆకర్షించే లోకం – ఆశల నాశనకూపం
లోకాశలను జయించుచు సాగిన చేరెదవు పరలోకం
3. దేవుని తోటయే సంఘం – పనిచేయుట నీ ధర్మం
నీ వరములను రెట్టింపు చేసిన పొందెదవు బహుమానం

## 144

॥ప॥ యెహోవా మీద క్రొత్త పాట పాడుడి
ఆయన కృపలన్నీ తలపోయుడి



## 137

॥ప॥ ఎంతటి వాడను నేను యేసయ్యా
కొంతైనా యోగ్యుడను కానయ్యా
ఇంతగ నను హెచ్చించుటకు
ఈ స్థితిలో నన్నుంచుటకు
1. ఐశ్వర్యము గొప్పతనమును కలిగించు దేవుడ నీవే
హెచ్చించువాడవును బలమిచ్చువాడవు నీవే
అల్పుడను మంటి పురుగును నన్ను ప్రేమించినావు
ప్రాణమును నీ సర్వమును నాకొరకై అర్పించినావు ॥ఎంత॥
2. నిను వెంబడించువారిని – నిజముగా సేవించువారిని
నీవుండే స్థలములలో నిలిచే నీ సేవకుని
ఎంతో ఘనపరచెదవు – ఆశీర్వదించెదవు
శత్రువులకంటె ఎత్తుగా అతని తలను పైకెత్తెదవు ॥ఎంత॥
3. వినయముగల మనుష్యులను వర్ధిల్లజేసెదవు
గర్విష్టుల గర్వమునణచి గద్దెనుండి దించెదవు
మాదు ఆశ్రయ దుర్గమా – మేమంతా నీవారమే
మా శైలము మా కేడెమా – మాకున్నదంతా నీ దానమే ॥ఎంత॥

## 138

॥ప॥ ఎంతసుందరమో ఆ పరలోకము
అంతా సువర్ణమే ఏమి చిత్రము
చేరాలనుకుంటే ఆ పట్టణము
యేసయ్యకివ్వాలి నీ హృదయము ॥ఎంత॥
1. కాంతినిచ్చుటకు సూర్యుడు అవసరమే లేదు
వెన్నెలిచ్చుటకు చంద్రుడు అవసరమే లేదు
దేవుని మహిమయె అచట ప్రకాశించుచుండును
జనములు ఆ వెలుగునందు సంచరించుచుందురు ॥ఎంత॥

2. ఆకలి దాహము ఉండనే ఉండవు
చీకటి రోగము ఉండనే ఉండవు
ప్రభువైన దేవుడే వారితో నివసించును
కన్నీటి బిందువులను తానే తుడిచి వేయును ॥ఎంత॥

3. శాపగ్రస్తమైనదేదీ అందులో ఉండదు
అసహ్యమైనది ఏది అందులో ఉండదు
జీవగ్రంథమందు రాయబడినవారే ఉందురు
ఆయనను సేవించుచు రాజ్యమే చేతురు ॥ఎంత॥

## 139

॥ప॥ ఎక్కరా ఓరన్నా రక్షణ పడవ – చక్కగా మోక్షానికి చేర్చేటి నావ

1. తండ్రియైన దేవుడు నిర్మించినాడురా
యేసుక్రీస్తు దేహాన్ని మలిచి కట్టినాడురా
పరిశుద్ధ రక్తంతో సిద్ధమైన పడవరా
దరిచేర్చగలిగిన ఏకైన నావరా ॥ఎక్కరా॥

2. ఎందరెక్కినా దానిలో చోటుంటుందిరా
అందరిని ప్రేమతో రమ్మంటుందిరా
నిత్యజీవాన్నిచ్చే నిజమైన పడవరా
సత్యమైన మార్గాన సాగేటి నావరా ॥ఎక్కరా॥

3. శాపాలు పాపాలు దానిలోకి చేరవురా
చావు భయమే అందు మరి ఉండబోదురా
శిక్ష నుండి తప్పించే మహిమగల పడవరా
అక్షయ భాగ్యమిచ్చే అనురాగ నావరా ॥ఎక్కరా॥

## 140

॥ప॥ కన్నులనిండా నీ రూపం – కదలాడేను ప్రతినిత్యం
అపురూపం నీతో స్నేహమే
హృదయంలోన నీ ధ్యానం – పెదవులపై నీ స్తుతిగీతం



నీ కోసం నా సంగీతమే
యేసూ నీతోనే నాకుంది అర్థం
నీవే లేకుంటే నా బ్రతుకు వ్యర్థం ॥కన్ను॥

1. యోగ్యతేలేని నా కోసం – కార్చితివి నీదు రక్తం
పవిత్రపరచి సమస్తమిచ్చి నీ కౌగిట చేర్చినావు
నీ మందలో కూర్చినావు నీ రూపుకు మార్చినావు ॥కన్ను॥

2. శాశ్వతమైన నీ ప్రేమను – విడువని నీదు కృపను
ధవళవర్ణుడా రత్నవర్ణుడా – ఎల్లప్పుడు ధ్యానించెదను
నిన్నే నే అనుసరింతును – నీ నీడలో జీవించెదను ॥కన్ను॥

## 141

॥ప॥ దేవ సంస్తుతి చేయవే మనసా – శ్రీ మంతుడగు యెహోవా
సంస్తుతి చేయవే మనసా – దేవ సంస్తుతి చేయుచూ నా
జీవమా యెహోవా దేవుని పావన నామము నుతించుమా
నా యంతరంగములో వసించు నో సమస్తమా ॥దేవ॥

1. జీవమా యెహోవా నీకు – చేసిన మేళ్లన్ మరువకు
నీవు చేసిన పాతకంబులను – మన్నించి జబ్బు
లేవియున్ లేకుండ జేయును – ఆ కారణముచే ॥దేవ॥

2. చావు గోతినుండి నిన్ను – లేవనెత్తి దయను కృపను
జీవకిరీటముగ వేయును – నీ శిరసుమీద
జీవ కిరీటముగ వేయును – ఆ కారణముచే ॥దేవ॥

3. యౌవనంబు పక్షిరాజు – యౌవనంబు వలెనె క్రొత్త
యౌవనంబై వెలయునట్లుగ – మే లిచ్చి నీదు
భావమును సంతుష్టిపరచునుగా – ఆ కారణముచే ॥దేవ॥

4. పడమటికి తూర్పెంత యెడమో – పాపములకున్ మనకునంత
యెడము కలుగజేసియున్నాడు – మన పాపములను
ఎడముగానే చేసియున్నాడు – ఆ కారణముచే ॥దేవ॥

ప్రేమమూర్తి దీనదయాళు ఈ దీనుల పిలిచాడు
వాడవాడలా మేము వాక్యమును బోధించెదము
వద్దన్నా కాదన్నా మరి టముకు వేసి చాటించెదము ॥శిష్యు॥
2. లోకానికి ఏ విధముగను హానికావు మా బోధలు
సత్య వార్త బోధించుటలో భరించెదము ఎన్నో బాధలు
సిలువతో పోల్చి చూడ లోక శ్రమలు ఎంతో అల్పము
పరవశించి పంచుటయే నేటి మా ధృఢసంకల్పం ॥శిష్యు॥

## 149

॥ప॥ నీ ప్రియుడు యేసురాజు కోరెను నీ అందం
అతిత్వరలో రానైయున్నాడు ఏదీ నీ సౌందర్యం
వధువా! సంఘవధువా! - వినుమా సిద్ధపడుమా ॥2॥
వినుమా, సిద్ధపడుమా ॥నీ ప్రియుడు॥
1. ఆనాటి వష్తి రాజాజ్ఞమీరి - నేరస్తురాలాయెను
ఆత్మీయమైన ఎస్తేరు రూపము -
రాజుకు ప్రియమాయెను ॥2॥
యోగ్యమైన నీ జీవితము - వరునికి కనపర్చుము ॥2॥
సుగంధ పరిమళ సువాసనలతో
ప్రియుడేసుని చేరుము ॥2॥ ॥నీ ప్రియుడు॥
2. కర్తవ్యమెరిగి కన్నీటితోనే విజ్ఞాపనలు చేసెను
ఉపవాసముండి నశియించుచున్న తన ప్రజల రక్షించెను ॥2॥
ఈనాటి ప్రజల విమోచనముకై నీవును విలపించుము ॥2॥
శాశ్వత జీవపు ఆత్మలకొరకై కలసి ప్రార్థించుము -
నీవంతు చెల్లించుము ॥నీ ప్రియుడు॥

## 150

॥ప॥ మేఘమా నీలి మేఘమా.....
ప॥ ఓ నీలి మేఘమా - నీకైనా తెలుసునా



స్తుతి చేయుడి కొనియాడుడి
ఆనంద గీతము ఆలపించుడి
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ॥యెహో॥
1. అతిక్రమ పరిహారం యేసేయని - మనపాపాలకు
ప్రాయశ్చిత్తమేసేయని
నూతన బలమిచ్చిన నీతిరాజని - విమోచన గానముతో
నన్ను నింపినాడని ॥4॥ ॥హల్లె॥
2. బ్రతుకు మార్చి దరికి చేర్చినాడని - బ్రతుకుగతుకులన్ని
కడతేర్చి నాడని
సత్యమును గుర్తింపచేసి నాడని - నిత్యము నన్ను
విడువనన్న వాడని ॥4॥ ॥హల్లె॥
3. ప్రార్థనా వీరులై నిలవండి - నిజ దేవుని శక్తిని పొందండి
అపవాది తంత్రమును ఎదిరించండి - క్రీస్తునందు అన్నిటిలో
విజయమొందండి ॥4॥ ॥హల్లె॥
॥యెహోవామీద॥

## 145

॥ప॥ మాకు కాదు యెహోవా మాకు కాదు
నీకే నీకే మహిమ ఘనత ప్రభావం చెల్లుగాక ॥మాకు॥
1. భూమియాకాశములు సృజించినప్పుడు
సూర్యచంద్ర తారలను నిలిపినప్పుడు
శ్రేష్టమైన మానవుని చేసినప్పుడు ॥2॥
సృష్టికర్త నీవేయని - సర్వశక్తి నీదేయని
త్రిజగములు నిన్ను చేరి ప్రస్తుతించగా ॥మాకు॥
2. బండనుండి జీవ జలం పారినప్పుడు -
మిన్ను నుండి పరమమన్నా కురిసినప్పుడు
సముద్రమే పాయలుగా చీలినప్పుడు ॥2॥
యెల్లరకు దేవుడవని యెరుగునట్లుగా ॥మాకు॥

3. కరముచాపి నీసన్నిధి వేడినప్పుడు -
కఠిన హృదయుడైన నన్ను మార్చినప్పుడు ॥2॥
నా జీవిత సంకటములు బాపినప్పుడు
తెలిసికొంటి నీ మార్గం - నేర్చుకుంటి నీ వాక్యం
జీవముగల దేవుడవని ప్రకటింపగా ॥మాకు॥

# 146

॥ప॥ మనిషీ! నీకిది తెలుసా మరణానికి తరుణంలేదు
వయసు పెరుగుతున్నది ఆయుషు తరిగిపోతున్నది
కరుణామూర్తి యేసు ప్రేమ తెలుసుకో కలుషాలను
కడుకుని మోక్ష పదాన సాగిపో॥ ॥మనిషీ॥

అ.ప. జీవితమున్నది నీటి బుడగరా - ఏదో ఒకనాడది పగిలిపోవురా
ఆశల ఆరాటములో పోరాటమురా - బంధాల సందడితో
బంధీవిరా
ఎందుకు ప్రయాస ఓ సోదరా ॥2॥
ముందే యేసుకు హృదయము అర్పించరా ॥జీవిత॥

1. మేడల యజమానుడవైనా - వాడవాడలా ఖ్యాతిమారుమ్రోగినా॥2॥
కీడు పొంచియున్న పాము లోకము ॥2॥
తోడురాదు గోడు వినదు - మోసపోకుము నేస్తమా ॥2॥
ఎందుకుప్రయాస ఓసోదరా-ముందే యేసుకు హృదయం
అర్పించరా ॥జీవిత॥

2. నీ సాధన శోధనగా - మారినప్పుడు
ఆశలే నిరాశలై పోయినప్పుడు ॥2॥
సుఖాలన్ని నీకు అసహ్యమైనప్పుడు - క్రీస్తు ఇచ్చు శాంతిని
గుర్తించలేనప్పుడు
ఎందుకుప్రయాస ఓసోదరా ముందే - యేసుకు హృదయం
అర్పించరా



# 147

॥ప॥ పడిపోయిన ప్రాకారాలు - చెడిపోయిన జీవితాలు
కాల్చబడిన ముఖద్వారాలు - బలహీనపు సంసారాలు
కట్టుదాం పదండి - కలసి కట్టుగా రండి
కట్టుదాము పదండి - జట్టుగా నిలవండి ॥పడి॥

1. ధర్మశాస్త్రమెరిగియున్న యూదులు
ఆరాధన మరిచారు డెబ్బది ఏండ్లు
ముమ్మారు దిక్కులేని అనాధలై
బబులోనుకు పోబడిరి బానిసలై
భారమున్న నాయకుని నేతృత్వములో
బలమైన విడుదలుందివిజ్ఞాపనలో
పరిపూర్ణ ధైర్యముంది పరిశుద్ధతలో
పరిపూర్ణ శక్తి ఉంది పరిశుద్ధతలో ॥2॥ ॥కట్టుదాం॥॥పడి॥

2. అసమాన దేవుని విడిచి పెట్టినా
అభిమాన జనముగా మిగిలిపోయినా
అపరాధము నీలో కరడుకట్టినా?
అపవాది శోధింపక విడిచి పెట్టునా?
మండుచున్న పొదవలె మారిపో
సాకులన్నీ విడిచి పెట్టి సాగిపో
అధికారము క్రీస్తులోనే అందుకో
తిరుగులేని యోధునిగా నిలిచిపో ॥2॥ ॥కట్టుదాం॥ ॥పడి॥

# 148

॥ప॥ శిష్యులము మేము - యేసు శిష్యులము
భూదిగంతముల వరకు - భూమి మీద ఉండువరకు
దివ్యమైన యేసు సువార్త ప్రకటించు పత్రికలు ॥శిష్యు॥

1. భూ పునాది వేయకముందే మమ్ము ఎంచుకున్నాడు

వినగలిగే వీనులీయుము - చూడగల్గు నేత్రమీయుము ॥చిగు॥
1. నీ మార్గము వెంతో చక్కనివి - నీతిమంతులే అందు నడుచుకొందురు
నీ కార్యము తేనెకంటె మధురమైనది
నీ ధ్యానములో క్రొత్తశక్తి పొందుకొందురు
ధాన్యములా మొలకెత్తె - ద్రాక్ష తీగలాఫలించి
ధన్యులై నీ సన్నిధిలో నిలిచియుందురు ॥చిగు॥
2. నీవుతప్ప రక్షకుడేడీ - నిత్యజీవమందు నన్ను నిలువబెట్టను
క్షమించే స్నేహితుడేడీ ఆదరించి నీతిలో నడిపించుటకు
చెట్టుకున్న మంచులా శ్రేష్ట పరిమళమ్ములా
నిత్యం నీ కృపలోనే తృప్తిపరచుము ॥చిగు॥

## 156

॥ప॥ కాపరీ ఓ కావలివాడా - కర్తవ్యం బోధించే సౌవార్తికుడా
కనుల ముందు నశియించే - ఆత్మలుండగా
ఖడ్గము వారందరినీ తరుముచుండగా
ప్రమాదమును చూపిస్తూ బాకా ఊదు
నిద్రాణమైయున్న ప్రజను నిద్రలేపు ॥కాపరి॥
1. ప్రకటించే పనిభారం ప్రభువిచ్చాడు
విధేయులైన వారిని విడిపిస్తాడు
కాదంటే దోషంలో వదిలేస్తాడు
కఠినమైన బిడ్డలకై దుఃఖిస్తాడు ॥ప్రమాదం॥ ॥కాపరి॥
2. నీవుచేయు కృషికి కృపతోడైయున్నది
నీవుపడిన ప్రయాసకు ఫలితమున్నది
ఇహలోక శ్రమలకు వెనుకంజవేయకు
గానవాక్యసాక్ష్యములతో సాగుముందుకు ॥ప్రమాదం॥॥కాపరి॥



ఎప్పుడో నాప్రభు రాకడ - ఇలలో నా పోకడ
భువిలో నా జీవ తాకడ
వేచి వేచి ఉన్నాను యేసయ్య రాకకై
ఆశతోడ ఉన్నాను నా ప్రభు కడబూరకై
మేఘమా.... నీలి మేఘమా....
1. మధ్యాకాశములో వేవేల దూతలతో
నా ప్రియుడు ఏతెంచును ॥2॥
ఎదుర్కొందును ప్రభుని కలుసుకొందును ॥2॥
ఆ పెండ్లి కుమారుని వధువునై వరించెదను ॥వేచి॥
2. పన్నెండు ముత్యములు పరమపురి గుమ్మములు
ప్రియముగ ప్రవేశింతును ॥2॥
గొర్రెపిల్లయే దీపం మహిమ దాని ప్రకాశం ॥2॥
సువర్ణమైన వీధులు చూడాలను కాంక్షతో ॥వేచి॥
॥ఓ నీలిమేఘమా॥

## 151

॥ప॥ ఊహించిన దానికంటె - అధికముగా ఇచ్చావు
నేనడిగిన దానికంటె - ఆశీర్వదించావు
నేనడిచే మార్గమందు - అడ్డులన్ని తొలగించు
నీకరములు నాపై ఉంచి - మనసారా దీవించు
హల్లెలూయా - హల్లెలూయా - హల్లెలూయా ॥2॥
1. శ్రమలలో నిన్నడిగాను - త్వరగా విడిపించావు
లేమిలో ప్రార్థించాను - ఐశ్వర్యమిచ్చావు ॥2॥
యదార్థముగ ఉంటేనే - నీ విచ్చే దేవుడవని
అనుభవములో నేర్చుకున్నా - నా పద్ధతి మార్చుకున్నా ॥ఊహి॥
2. కష్టాలు కడగండ్లైనా - నీచేతిలో చెక్కుకుని

ఇరుకులు ఇబ్బందులైనా – నీ చంకన ఎత్తుకుని ॥2॥
మోసేటి నాధుడనీవై – తల్లిని మరిపిస్తావు
లోకము నను మరచినగానీ
నువ్వు మరువని దేవుడవు ॥2॥ ॥ఊహి॥

## 152

॥ప॥ నిన్ను బట్టి బ్రతుకుతున్నా – నిరీక్షణతో జీవిస్తున్నా
నాజీవిత దోనెలో – తుఫానులెన్నో రేగినా
ఆవరించిన ఆత్మనాధుడా – అద్దరికి ననుచేర్చిన అద్వితీయుడా

1. వాగ్దాన పుత్రునిచ్చి దీవించావు – నాకే అర్పించమని శోధించావు
అబ్రహాముకు తెలుసు అన్యాయం చేయవని
తిరుగులేని వాగ్దానం తనకున్నదని
కన్న కొడుకు కన్న నిన్ను ప్రేమించెనని ॥నిన్ను॥

2. హన్నాకన్నీరుతుడిచిఅభిషిక్తునిచ్చావు-ఆనాటి సమాజాన్ని ఉద్ధరించావు
అన్నమాట ప్రకారం అర్పించిన గర్భఫలం
అన్నిటికి ముందే ఆశించిన విశ్వాసం
అందుకున్ననాడు అంతులేని సంతోషం ॥నిన్ను॥

3. అగ్నిలో అబెద్నగోల విశ్వాసం-నలుగురులో దానియేలు ధైర్యసాహసం
సింహాల బోనులో చెలరేగిన (ఉద్యమం) సంచలనం
పరీక్షలో విజయం తమదేనని
విశ్వాసికి విశ్వంతో ఎదురులేదని ॥నిన్ను॥

## 153

॥ప॥ స్తుతులు ఏసయ్యా – ఘనత ఏసయ్యా
మహిమ నీకే మెస్సయ్యా
ఆరాధ్య దైవమా ఆదిసంభూతుడా – నిత్యము నీకె ఆరాధన
హల్లెలూయా–హల్లెలూయా–హల్లెలూయా–హల్లెలూయా॥స్తుతు॥

1. చీకు చింతలలో నీకే స్తుతులు – వ్యాధి బాధలలో నీకే మహిమ



సన్నుతింతును పూజార్హుడా – కీర్తింతును మహాఘనుడా
హల్లెలూయా–హల్లెలూయా–హల్లెలూయా–హల్లెలూయా ॥స్తుతు॥

2. నా రక్షణ దైవం నీకేనయ్యా – నా జీవిత గమ్యం నీకే ఏసయ్యా
ఆశ్రయింతును చిరకాలము – మహిమ పరతును జీవితాంతము
హల్లెలూయా–హల్లెలూయా–హల్లెలూయా–హల్లెలూయా ॥స్తుతు॥

## 154

॥ప॥ దున్నని బీడుదున్ని విత్తనాలు చల్లుతున్నా
ఎండనక వాననక సేద్యాన్ని చేస్తున్నా
వర్షాన్ని పంపించు ఓ యేసయ్యా
విత్తనాలు మొలిపించు నా యేసయ్యా
స్తోత్రము స్తోత్రము నీ నామమే పవిత్రము

1. చిన్నమందను చూడయ్యా – చిగురిస్తూ ఉన్నది
ప్రాకారములేకయే భయపడుచూ ఉన్నది
పూతచేను పాడుచేయు గుంటనక్కలున్నవి
కంచెవేసి కాపుకాయి కన్న తండ్రీ
పండించు ఈ పొలమును పరమతండ్రీ ॥స్తోత్ర॥

2. యేపుగ పెరిగేచేను వెన్నులేస్తున్నది
సాతాను పందికొక్కు పొంచిచూస్తున్నది
పంటకు వచ్చేదాక పైరును కాపాడు
పండాలి ఆత్మ లెన్నో దండిగాను
ముప్పది అరువది నూరురెట్లుగాను
స్తోత్రము స్తోత్రము నీనామమే పవిత్రము ॥దున్నని॥

## 155

॥ప॥ చిగురు పెట్టు సరళ వృక్షమా – నీవలనే ఫలము కల్గును
వెలుగు నిచ్చు జ్ఞాన దీపమా – చీకటిని పారద్రోలుము
అ.ప. గ్రహించే బుద్ధి నీయుము – వివేచింతు తెలివినీయుము

పొంచియున్ననూ
నీ చేతులలో నా రూపును చెక్కుకుని
నా స్నేహం కోరి వేచియుంటివి ॥2॥ ॥దైవ॥

## 163

॥ప॥ నా అర్పణలు నీవు పరిశుద్ధ పరచుచున్నావని
యేసయ్యా నీ పాదాల చెంత నా శిరము వంచెద
నీవె నాకని నేనే నీకని నాకై విజ్ఞాపన చేయుచున్నావని ॥2॥నా॥

1. ఆదరణ లేని ఈ లోకములో
అనుకొంటినే ఎదుటే నిలిచే నీపైనే
అనురాగ సీమలో అనుబంధము పెంచిన నీతో
అరణ్యవాసమే నాకు మేలాయెను ॥నా॥

2. గమ్యమెరుగని వ్యామోహాలలో
గురి నిలిపితినే మార్గము చూపిన నీపైనే
గాలిని గద్దించి గాలిమేడలు కూల్చిన నీతో
షాలేము నీడయే నాకు మేలాయెను ॥నా॥

3. మందకాపరుల గుడారాలలో
మైమరచితినే మమతను చూపిన నీపైనే
మహిమాన్వితమైన నీ మందలో నను దాచిన నీతో
సీయోను ధ్యానమే నాకు మేలాయెను ॥నా॥

## 164

॥ప॥ క్రొత్త పాటను పాడను రారే క్రొత్త రూపు నొందను రారే
హల్లెలూయ హల్లెలూయ పాట పాడెదన్ ॥4॥
ప్రభుయేసుకే స్తోత్రం మనరాజుకే స్తోత్రం

1. శృంగనాదం చేయరండి హల్లెలూయ
హోసన్నాయని పాడరండి హల్లెలూయ



## 157

॥ప॥ కడలి దరిని నా పడవ కలతచెందుతున్నది
కెరటాల హోరులో నా తీరుమారుతున్నది
నీళ్ళమీద రావయ్య నా యేసు - నిన్ను నమ్మినానయ్య నాయేసు

1. నమ్మినోళ్ళ బ్రతుకులోన మేలెంతో చేసేవు
పాపబతుకు పడిమార్చి పావనము చేసావు
లోతులోకి నడిపించు మంచి మార్గం చూపించు
బ్రతుకు నావ చుక్కానివై భద్రంగా దరిచేర్చు ॥కడలి॥

2. ఆరు మూర్ల జానెడున్న ఆజానుబాహుడు
గొల్యాతును గూల్చగాను సాయమెంతొ చేశావు
నువ్వుతోడుండగాను భయమేలయ్యా - బాలుడైన దావీదుకు తరమేనయ్యా
నిన్ను నమ్ముకున్నవారు ధన్యులేనయ్యా ॥కడలి॥

## 158

॥ప॥ బ్రతుకు భారముతో పయనించే మానవా
గమ్యము తెలియని నీ పయనం ఎక్కడికోయి మానవా

1. లోకము స్థిరమని, నమ్మకు
లోకాశలపైన పడమాకు ॥2॥
అస్థిరమైనది ఈ లోకం శాశ్వతమైనది పరలోకం ॥2॥॥బ్రతు॥

2. యేసే సత్యమార్గము
యేసే నిత్యజీవము
యేసుని నీవు నమ్మము పరలోకము నీవు చేరుము॥2॥॥బ్రతు॥

## 159

॥ప॥ జీవిత ఎడారిలో నిన్నే గురిగా కలిగున్నాను ॥2॥
నా మార్గము నీవేనని ॥2॥
నిన్నే స్తుతించుచున్నాను ॥2॥

1. ఆధారం లేక ఆదరణ లేక
అద్దరికి చేరే దారే లేకున్నా ॥2॥
ఆధారము నీవై నన్నాదుకున్న నా యేసయ్యా
నిన్నే స్తుతియించుచున్నాను ॥2॥ ॥జీవిత॥
2. స్థిరమైనవి కావు ధనసంపదలన్ని
ఎల్లప్పుడు రావు ఈ సుఖభోగములన్ని ॥2॥
నా మార్గము నీవై నన్నాదుకున్న నా యేసయ్యా
నిన్నే స్తుతియించుచున్నాను ॥2॥ ॥జీవిత॥

## 160

॥ప॥ తోడు లేరని కుమిలిపోకు
యేసే నీ తోడు ఉన్నాడు చూడు ॥2॥
ఓహో సోదరా (సోదరి) – యేసే నీ గురి ॥2॥
1. ఆదరణ లేక అల్లాడిపోకు – శోధన వేదనలో కృంగిపోకు
ఆదరించే వాడే యేసు – అల్లాడిపోకు ఓ సోదరి ॥ఓహో॥
2. విడువడు యేసు ఎడబాయడెన్నడు
అనుక్షణము నిన్ను కాపాడును ॥2॥
ఆయన మీదనే బారము మోపు
ఆయనే నిన్ను ఆదుకుంటాడు ॥2॥ ॥ఓహో॥

## 161

॥ప॥ ఎండమావులను నీటిమడుగులనుకొని
భ్రమసితి పరుగిడితిని సొమ్మసిల్లి పడితిని
దేవా రావా నన్నాదరించవా
నన్నాదరించవా ॥3॥
1. ఎడారి తిన్నెలో నిలవ నీడలేక నా
గుడారమందు ఆత్మ అల్లాడిన వేళ ॥2॥



నను రక్షింప మంచి కాపరిగ వచ్చి
అలసిన నాకు నీవు ఆశ్రయమును ఇచ్చి ॥2॥
పచ్చికబయళ్ళలో ఆకలి తీర్చి
జీవజలముతో దప్పిక తీర్చి ॥2॥
నీ శాంతిని నాకు అనుగ్రహించవయ్యా ॥2॥ ॥ఎండ॥
2. యెరూషలేము విడచి యెరికోకు దిగువేళ
దొంగలచేతిలో గాయపడి దోచబడగ ॥2॥
నన్నాదరించగ మంచి సమరయునిగ వచ్చి
పరమ వైద్యుడివై నా గాయమును కట్టి ॥2॥
నీ రూకలిచ్చి ఆకలి తీర్చి
నీ రక్తమిచ్చి నను రక్షించి ॥2॥
నీ ఆశ్రయ కోటలో నను దాచిన యేసయ్యా ॥2॥ ॥ఎండ॥

## 162

॥ప॥ దైవమా దయగల హృదయమా
జీవమా నా జీవన గమనమా
నా ప్రాణ ప్రాణమా నా ప్రియ నేస్తమా
నా ప్రాణ ప్రాణమా నా యేసు దైవమా
నా ప్రియ నేస్తమా ॥3॥
ఒంటరి పయనంలో కంటినీరు తుడిచి
జంటగ నా తోడై ఉన్న నేస్తమా
నా ఒంటరి బ్రతుకులో కంటిపాపవై నిలచిన
నా ప్రియ నేస్తమా
1. నా శరీరమే నా శత్రువై నన్ను చీల్చి వేయుటకు పొంచియుండగ
నను వీడక ఎడబాయక నాతోడు నీవై నిలిచియుంటివి॥2॥॥దైవ॥
2. నా వ్యాధులే రా నా బాధలే నన్ను కూల్చివేయుటకు

## 169

॥ప॥ నా హృదయలోగిలిలో కొలువైన నా స్వామి
నీ ప్రేమ కౌగిలిలో నను ఒదిగిపోనీ
నీ ఆత్మలో నను నిండనీ – నీ సాక్షిగా ఇలలో నన్నుండనీ

1. నాలోపల సంచరించి – నాతోభుజియించి
జీవపుమార్గము చూపించి – సరిగానడిపించి
నా జీవితం వెలిగించినావా – నీరూపమే నాలో ముద్రించినావా

2. బలహీనతలను హరియించి– శక్తితో దీవించి
అజ్ఞానము నిర్మూలించి – సత్యము బోధించి
నా భారమే భరియించినావా – నీ శాంతినే నాలో స్థాపించినావా

3. అనురాగముతో బంధించి – ఆప్యాయతను పంచి
ఆనందము ననుగ్రహించి – ఆత్మీయత పెంచి
నా శోకమే తొలగించినావా – స్తుతిగానమే నాలో పలికించినావా

## 170

॥ప॥ ఒక దివ్యమైన సంగతితో నా హృదయము ఉప్పొంగెను ॥2॥
యేసురాజని నాప్రియుడని ప్రియస్నేహితుడు క్రీస్తని ॥ఒక॥

1. పదివేలమందిలో నా ప్రియుడు యేసు
ధవళవర్ణుడు – అతికాంక్షణీయుడు ॥2॥
తన ప్రేమ వేయినదుల విస్తారము ॥2॥
వేవేల నోళ్ళతో కీర్తింతును ॥2॥ ॥ఒక॥

2. పండ్రెండు గుమ్మముల పట్టణములో
నేను నివాసము చేయాలనీ ॥2॥
తన సన్నిధిలో నేను నిలవాలనీ ॥2॥
ప్రభుయేసుతో పరవశించాలనే ॥2॥ ॥ఒక॥



ఉల్లసించి పాడరే హల్లెలూయ
ఎల్లరును జై కొట్టరే హల్లెలూయ ॥హల్లె॥

2. అదుగదుగో మన యేసురాజు మేఘంలో
రానై యున్నాడు కొంచెం కాలంలో
జేజేలు పాడుచు ఎదురెడదాం
దూతాళి వలె నింగికెదురెడదాం ॥హల్లె॥

3. కొంతకాలమే క్రైస్తవుడా ఈ కన్నీరు
అంతలోనే వర్షించును ఈ పన్నీరు
ప్రతి బాష్ప బిందువు తుడుచునులే
ప్రతి నోరు హల్లెలూయ పాడునులే ॥హల్లె॥

## 165

॥ప॥ ఓ యేసు నీ నామమెంత రుచయ్యా
యేసయ్యా నీ నామం ఎంత రుచయ్యా
ఎంత రుచయ్యా భలే వింత రుచయ్యా

1. పాపులము మాకొరకు ప్రాణమిస్తివి
ప్రాణమిస్తివి – మా బాధ తీస్తివి ॥ఓ యేసు॥

2. దెయ్యాలు నిన్ను చూచి తల్లడిల్లెను
తల్లడిల్లెను మమ్ము దాటిపోయెను ॥ఓ యేసు॥

3. రోగుల నెందరినో బాగు చేస్తివి
బాగు చేస్తివి మమ్ము బాగుచేస్తివి ॥ఓ యేసు॥

4. చచ్చిన కొందరికి జీవమిస్తివి
చచ్చిపోయి మూడవ నాడు తిరిగి లేస్తివి ॥ఓ యేసు॥

5. ఇన్నినాళ్ళు బొమ్మ పూజలెన్నో చేస్తిమి
అన్ని చేస్తిమి ఇపుడు నిన్ను కంటిమి ॥ఓ యేసు॥

## 166

॥ప॥ సంఘ వధువా ప్రియుడేసునికై సంసిద్ధమైనావా
నీవు సంసిద్ధమైనావా
1. వరుని యేసు వివాహమాడ మురియుచున్నావా
నీవు మురియుచున్నావా
ఆత్మవరుని స్మరణే నీకు ఆనందమాయెనా ॥సంఘ॥
2. తిర్సా యెరూషలేము తీరు యున్నదా
వ్యూహిత సైన్య సమభీకరమగు సాహసమున్నదా
నీకు సాహసమున్నదా ॥సంఘ॥
3. పావురమా నీ పెదవులు తేనియలొలుకుచున్నవా
పాలు తేనెలు జిహ్వా క్రింద ఉబుకుచున్నవా
తేనియలుబుకుచున్నాయా ॥సంఘ॥
4. ప్రభుని లోబరచుకొను కన్ను నీకు యున్నదా
ప్రభుని ఆకర్షించెడు హారం ధరించుకొన్నావా
హారం ధరించుకొన్నావా ॥సంఘ॥
5 విచ్చిన దాడిమ ఫలములవలె నీకణతలున్నాయా
ముసుకు ద్వారా నీ సొగసును చూచుచున్నాడా
ప్రియుడు చూచుచున్నాడా ॥సంఘ॥
6. తాళ వృక్షము వలె చక్కని దానవైనావా
ద్రాక్ష గెలలందము నీ తనువు దాల్చి ఉన్నదా
తనువు దాల్చి యున్నదా ॥సంఘ॥
7. వరుడు యేసు ఈ దినమందే వచ్చినట్లయిన
నగవుతో నూతన శక్తి కలిగ ఎగిరిపోగలవా
నీవు ఎగిరిపోగలవా ॥సంఘ॥



## 167

॥ప॥ నేనున్న స్థితిలోనే సంతృప్తిని కలిగించు
ఏమున్న లేకున్న నీకొరకే బ్రతికించు
కష్టాలు ఎదురైనా నా యాత్రను సాగించు
నష్టాలలోనైనా స్తుతిచేయుట నేర్పించు
1. లోకములో నీ కొరకు జ్యోతిగ నను వెలిగించు
రెండవ రాకడవరకు విడువక నను నడిపించు ॥నేను॥
2. నా దినముల పరిమాణం లెక్కించుట నేర్పించు
నా లోపల స్థిర హృదయం నూతనముగ పుట్టించు ॥నేను॥
3. సరియగు త్రోవను నడువ కట్టడలను బోధించు
సమయోచిత జ్ఞానమును దయచేసి దీవించు ॥నేను॥

## 168

॥ప॥ వచ్చె వచ్చె తమ్ముడో యేసు సామి వచ్చే వేళాయె సూడరో
మేఘాల పీఠమెక్కి మెరుపోలె నింగికి
1. ఆళ్ళీళ్ళని లేకుండా ఆయనొంకచూస్తరు
భూజనులేసుని చూసి రొమ్ము కొట్టుకుంటరు
2. రెక్కల దూతలతో సక్కగ దిగివస్తడు
టక్కరోడు సాతాను కొమ్ములిరగదీస్తడు
3. భూతాలే కరిగిపోయి భూమి కాలిపోవును
ఆకాశం అంతలోనే ఆవిరిగా మారును
4. నమ్మి బతికున్నోళ్ళు నింగికెగిరిపోతరు
నమ్మి చనిపోయినోళ్ళు లేచి బయటికొస్తరు

వ్యర్థము వ్యర్థము ........ 22

శ

శాశ్వతమైన ప్రేమతో ........ 43

శిష్యులము మేము ........ 148

శ్రమలుకావివి మహిమ ........ 122

ష

షారోను పుష్పమా ........ 135

స

సహోదరి ప్రాణేశ్వరీ ........ 9

సర్వము యేసేనాకు ........ 10

సమయమిదే సమయ ........ 58

సంధ్యారాగము చూపట్టు........ 89

సజీవుడేసుని రక్తము ........ 143

సంఘవధువా ........ 166

సాగింది నా జీవననావ ........ 125

సాగి సాగి పొమ్ము ........ 124

సిలువలో సాగిందియాత్ర........ 57

సిలువే సింహాసనమై ........ 91

సీయోను రారాజు ........ 126

సీయోను యాత్రికులము........ 5

సూర్యుని ధరించి ........ 61

స్తుతి ఘనత మహిమ ........ 123

స్తుతులు యేసయ్యా ........ 153

స్తుతులకు పాత్రుడా ........ 60

స్తుతి వస్త్రము ధరించి ........ 6

స్తుతించెదను నిన్ను ........ 54

హ

హల్లెలూయ పడవ ........ 44

హల్లెలూయ ఓ హల్లెలూయ... 86

హృదయమే అగాధమైన........ 35

హోసన్ననుచు స్తుతిపాడుచు..... 29

ఓ

ఒక్క క్షణమైన నిను ........ 107

ఓ మనసా దిగులు ........ 131

ఓ యేసు నీ నామం ఎంత ........ 165




## విషయసూచిక


అ

అబ్బా తండ్రీ అని ........ 2

అనంతజ్ఞాని ........ 3

అవే మాకున్నవి ........ 65

అదే అదే అరోజు ........ 59

అదిగో నా నావ ........ 28

అనుభవానికి వచ్చెనా ........ 38

అదిగో అదిగో ........ 70

అదిగో అంజూరమూ ........ 75

అడుగడుగున ........ 96

అదిగదిగో పరలోక ........ 101

ఆ

ఆశలన్నీ నీమీదనే ........ 64

ఆకాశమందున్న ........ 27

ఆలకించుడీ ప్రియుని ........ 37

ఆదరి చేరే దారే ........ 83

ఆదామా ఓ ఆదామా ........ 88

ఆలకించునా ప్రార్థన ........ 95

ఆకాశము భూమియు ........ 102

ఆరని ప్రేమ ఇది ........ 103

ఆనందముతో ........ 82

ఇ

ఇరువది నలుగురు ........ 94

ఈ

ఈ జీవిత ఈత ........ 11

ఉ

ఉదయించెను ........ 104

ఊ

ఊహించలేని మేలు ........ 76

ఊహించిన దాని ........ 151

ఎ

ఎంత దూరమైనా ........ 4

ఎండిపోయిన ఎముక ........ 12

ఎటుచూచిన యుద్ధ ........ 55

ఎంతైనా నమ్మదగిన ........ 56

ఎవరికి ఎవరు ........ 73

ఎవరికోసమో ........ 81

ఎంతటివాడను నేను ........ 137

ఎంత సుందరమో ........ 138

ఎక్కరా ఓరన్నా ........ 139

ఎన్నుకున్నావు నీకై ........ 106

ఎండమావులను నీటి ........ 161

ఏ

ఏవరమో ఈ రాగము ........ 105

ఒ

ఒక దివ్యమైన ....... 170

క

కన్నుల నిండా నీ ........ 140

కడలి దరిని నా ........ 157

కాపరీ ఓ కావలివాడా ........ 156

క్రీస్తునందు ఉన్నవారికి ........ 14

క్రీస్తు సాక్షిగ నీవు ........ 63

కుమ్మరీ ఓ కుమ్మరీ ........ 66

కృప వెంబడి కృప ........ 78
క్రైస్తవుండా కదలి ........ 69
కొంతసేపు కనబడి ........ 62
క్రొత్తపాట పాడను ........ 164
కోయిలమ్మ పాటలా ........ 108

**గ**

గాలి సముద్రపు ........ 110

**చ**

చిగురుపెట్టు సరళ ........ 155
చిగురించె ఆశలునాలో ........ 109
చూచుచున్న దేవుడ ........ 31

**జ**

జీవిత మన్నది నీటి ........ 146
జీవితయాత్రలో ........ 98
జీవిత ఎడారిలో ........ 159

**ఝ**

ఝుంటి తేనె దారల ........ 67

**త**

తంబురనాద స్వర ........ 1
తల్లికున్నదా తండ్రి ........ 111
తల్లిలా లాలించును ........ 72
తోడులేరని కుమిలి ........ 160
త్రోసివేయదేసు ........ 134

**ద**

దినమెల్ల నే పాడినా ........ 71
దున్నని బీడు దున్ని ........ 154
దుప్పినీటి వాగులకై ........ 130
దేవ సంస్తుతి చేయ ........ 141
దైవమా దయగల ........ 162
దైవజనులుకావాలి ........ 32

**న**

నా సఖీ నీవు సౌందర్య ........ 41
నా స్తుతి పాత్రుడా ........ 13
నా దేవుడు ప్రతి ........ 33
నా ప్రియుడా యేసునాథా........ 84
నా పేరే పావురం ........ 112
నా అర్పణలు నీవు ........ 163
నా స్వరము ప్రియునికి ........ 136
నా ప్రియ యేసువా ........ 115
నా ప్రాణ ప్రియుడా ........ 116
నా ప్రాణానికి ప్రాణం ........ 113
నిన్నుబట్టి బ్రతుకుచున్నా........ 152
నీవుండగా ఈ లోకంలో........ 24
నే సాగెద యేసునీతో ........ 42
నీ చేతితో నన్ను పట్టుకో........ 34
నీ వాక్యమే నన్ను ........ 53
నీ ఆరాధన ........ 77
నీ కృప నాకు చాలును ........ 85
నీ కోసమే నా కోసమే ........ 90
నీ ప్రియుడు యేసురాజు........ 149
నీ తోడు నాకుండగా ........ 132
నీ కృపలో నన్ను ........ 117
నీ పాదం చెంత ........ 118
నూతన యెరుషలేము ........ 133
నేడు ఇక్కడ రేపు ........ 45





నే యాత్రికుడను ........ 23
నేనున్న స్థితిలోనే ........ 167
నేనంటే నీకెందుకో ........ 114
నాహృదయ లోగిలిలో ........ 169

**ప**

పరమ యెరూషలేమా ........ 36
పడిపోయిన ప్రాకారాలు ........ 147
పరమకుమ్మరి ........ 119
ప్రభువా కాచితివి ........ 51
ప్రకటింతునయ్యా ........ 30
ప్రభు యేసుని శిష్యులు ........ 99
పిలచుచున్నాడు ........ 52
పోరాటం ఆత్మీయ ........ 17

**బ**

బంగారు బొమ్మవు ........ 46
బ్రతుకు భారముతో ........158

**మ**

మందిరం ప్రభుని ........ 19
మరతునా నాయేసుని ........ 20
మనసులో మకరందాని ........ 120
మార్పులేని మానవుండా........ 15
మా నాన్న ఇంటికి ........ 49
మా యింటి పేరు ........ 7
మారని దేవుడవు ........ 74
మాట్లాడే దేవుడవు ........ 92
మాకు కాదు యెహోవా ........ 145
మూడునాళ్ళ ముచ్చట ........ 16
మెనే మెనే టెకేల్ ........ 50
మేఘమా నీలిమేఘమా ........ 150

**య**

యాత్రికుడా నీ పయనం........ 93
యాత్రికుల పరదేశులం........ 121
యుద్ధము యెహోవాదే ........ 48
యెహోవా మందిరమునకు...... 100
యెహోవామీద క్రొత్తపాట........ 144
యేసయ్య నా హృదయ ........ 18
యేసయ్యా నా యేసయ్యా........ 47
యేసువంటి సుందరుడు........ 25
యేసంటే దేవుడు ........ 26
యేసయ్యా నాయాత్రలో ........ 129

**ర**

రక్షణనే ఓడ ........ 40
రాకడనే రైలుబండి ........ 21
రాకడొస్తుందిరా రైలు ........ 97
రెండే రెండు దారులు ........ 39
రేయింబవళ్ళలోన ........ 68

**ల**

లోకంలో ఉన్న వాటికంటె........ 127

**వ**

వచ్చే వచ్చే తమ్ముడో ........ 168
విడువని దేవుడమ్మా ........ 80
విడువను నిను ఎడ ........ 8
వినువీధినుండి ........ 79
విరిగిన హృదయంతో ........ 87
వివాహమన్నది ........ 142
విశ్వాస వీరుడా ........ 128